TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు.. ..ఎడిటర్ డెస్క్ 94916 23567

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 12 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | శనివారం, జూన్,13, 2026 | పేజీలు : 8 | వెల : రూ.4/-

# రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉంది

- తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కళ్యాణ్‌కు ఉంది: రేవంత్ రెడ్డి
- ఇటీవల పవన్ సభకు అనుమతి నిరాకరించిన తెలంగాణ ప్రభుత్వం
- శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమే అన్న రేవంత్

**ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య**

**హైదరాబాద్,జూన్12**

తెలంగాణలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉందని, పవన్ కల్యాణ్‌కు కూడా అదే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ నిర్వహించాలనుకున్న బహిరంగ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందించిన సీఎం... ఆ నిర్ణయం పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని వివరించారు. ఇందులో రాజకీయ కోణం ఏదీ లేదని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి



రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడంపై ఎలాంటి ఆంక్షలు లేవని, నిబంధనల ప్రకారం ఎవరైనా తమ రాజకీయ కార్యకలాపాలు కొనసాగించవచ్చని తెలిపారు.ఇదే సమయంలో జాతీయ రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేని పరిస్థితిలో నామినేషన్ తిరస్కరించడం ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాల అవకాశాలను పరిమితం చేసేలా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవస్థలు పనిచేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## దక్షిణాది రాష్ట్రాలకు

# అన్యాయం చేస్తే ఊరుకోం

- నెహ్రూ రికార్డును మోదీ తిరగరాస్తే... సామాన్యుడికి ఏం జరిగింది?
- తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాలు పెంచాలి
- జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి
- మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా?
- మోదీ 12 ఏళ్ల పాలన.. తెలంగాణకు కేంద్రం ఇచ్చింది శూన్యం



**హైదరాబాద్:**

కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కీలక వ్యాఖ్యలు చేశారు. జూలైలో కేంద్ర ప్రభుత్వం మళ్లీ డీలిమిటేషన్ బిల్లుతెస్తుందన్న సమాచారం ఉందని కేటీఆర్ అన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాలు పెంచాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ జరిగితే చాలా మార్పులు వస్తాయి.. ఎవరెక్కడ పోటీ చేస్తారో చెప్పలేమని కేటీఆర్ వెల్లడించారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలని కేటీఆర్ పేర్కొన్నారు.డీలిమిటేషన్ లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదన్నారు. మంచి పనితీరు కనబరచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా? అని ప్రశ్నించారు. దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే.. ఊరుకోమని హెచ్చరించారు. జవాహర్ లాల్ నెహ్రూరికార్డును మోదీ తిరగరాస్తే.. సామాన్యునికి ఏం జరిగింది? అని ప్రశ్నించారు. మోదీ 12 ఏళ్లలో చేసిన మంచి పనులు ఏంటో చెప్తే అభినందిస్తామని చెప్పారు. మోదీ 12 ఏళ్ల పాలనలో తెలంగాణకు కేంద్రం ఇచ్చింది శూన్యమని కేటీఆర్ పేర్కొన్నారు.మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు.పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు.

## ఎల్‌నినో

# ఎంట్రీ..

- పసిఫిక్‌లో అధికారికంగా ప్రారంభమైన ఎల్‌నినో
- రుతుపవనాల కాలంలో ప్రభావం మరింత పెరిగే అవకాశం
- ఎల్‌నినో ప్రభావానికి గురయ్యే 197 జిల్లాలను గుర్తించిన కేంద్రం
- రాష్ట్రాలవారీగా ప్రత్యేక అత్యవసర ప్రణాళికలు సిద్ధం



**న్యూఢిల్లీ,జూన్12**

భారత వర్షాకాలాన్ని ప్రభావితం చేసే కీలక వాతావరణ పరిణామమైన ఎల్‌నినో మళ్లీ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న నైరుతి రుతుపవనాల కాలంలో ఈ ప్రభావం మరింత బలపడే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో దేశవ్యాప్తంగా వర్షపాతం, వ్యవసాయం, నీటి లభ్యతపై ప్రతికూల ప్రభావం పడనుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఐఎండీ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం భూమధ్యరేఖా పసిఫిక్ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని మించి పెరగడంతో ఎల్‌నినో పరిస్థితులు అధికారికంగాప్రారంభమయ్యాయి.వాతావరణ వ్యవస్థల్లో కూడా ఈ మార్పుల ప్రభావం కనిపించడం ప్రారంభమైందని తెలిపింది. రాబోయే నెలల్లో ఈ పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశముందని అంచనా వేసింది.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా, మూడు ప్రాంతాల

# సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- తిరుపతిలో 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెడుతోందని వ్యాఖ్య
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల గురించి వివరించిన ముఖ్యమంత్రి

**అమరావతి,జూన్12**

తిరుపతి వేదికగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి (ఎన్డీఏ) ప్రభుత్వం 'రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమం' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాటు పలువురు మంత్రులు,




ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎన్డీఏ కూటమి నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగం చేసి, రెండేళ్ల పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిని, భవిష్యత్ ప్రణాళికలను ప్రజల ముందుంచారు.

## ప్రజల తీర్పే చరిత్రను

# మార్చింది

- ప్రజాస్వామ్యంలో తుది నిర్ణేతలు ప్రజలేనన్న పవన్
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ఏర్పడిందని స్పష్టీకరణ



**అమరావతి,జూన్12,**

ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ప్రభుత్వ మార్పునకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

## జగన్ తప్పుడు ఆరోపణల

# గుట్టు బట్టబయలైంది

- డీఎస్సీపై జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేశారని ఆరోపణ
- వాస్తవాలు, డేటాతో జగన్ ఆరోపణలు అబద్ధాలని తేలిపోయిందన్న లోకేశ్
- న్యాయస్థానాలు కూడా ఆ వాదనలను కొట్టిపారేశాయని వెల్లడి

**అమరావతి,జూన్12,**

మాజీ ముఖ్యమంత్రి జగన్ డీఎస్సీ విషయంలో తప్పుడు ప్రచారం చేసి, అభ్యర్థులను తప్పుదోవ పట్టించారని, దీనికి గాను ఆయన ఆంధ్రప్రదేశ్ యువతకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. జగన్ చేసిన ప్రతి ఆరోపణను వాస్తవాలు, డేటాతో సహా తప్పని నిరూపించామని ఆయన అన్నారు. ఈ మేరకు లోకేశ్ ట్వీట్ చేశారు."జగన్ రెడ్డి సృష్టించిన తప్పుడు ప్రచారం ఇప్పుడు పూర్తిగా బట్టబయలైంది. ఆయన చేసిన ప్రతి ఆరోపణను మేం వాస్తవాలు, డేటాతో సహా తప్పని నిరూపించాం. మేము మొదటి నుంచి ఏం చెబుతున్నామో అదే నిజమని ఇప్పుడు రుజువైంది.మా వాదనను న్యాయస్థానాలు కూడా



సమర్థించాయి. జగన్ చేసిన నిరాధార ఆరోపణలను కోర్టులు కొట్టివేశాయి. దీంతో ఈ నియామక ప్రక్రియలో మా నిజాయతీ మరోసారి నిరూపితమైంది. లక్షలాది మంది అభ్యర్థులను తప్పుదోవ పట్టించి, వారిలో అనవసర ఆందోళన కలిగించిన ఆయన వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

# 'రష్యా చమురు కొనమన్నది అమెరికాయే'

- ధర, లభ్యత ఆధారంగానే కొనుగోళ్ల స్పష్టీకరణ
- టారిఫ్‌లు విధించి మళ్లీ ఎత్తివేసిందంటూ అమెరికాపై ఫైర్

**న్యూఢిల్లీ,జూన్12,**

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని విమర్శిస్తున్న పాశ్చాత్య దేశాలపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఘాటుగా స్పందించారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా చమురు కొనుగోలు చేయాలని భారత్‌ను స్వయంగా అమెరికానే కోరిందని వెల్లడించారు. ప్రపంచ మార్కెట్లో ధరలు అదుపులో ఉండాలంటే రష్యా చమురు కొనాలని



అప్పట్లో అగ్రరాజ్యం సూచించిందని చెప్పారు.

## పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లపై

# కేంద్రం మరో కీలక నిర్ణయం

- పరిశ్రమలు బంకుల నుంచి కొనొద్దని ఆదేశాలు
- బల్క్ డిపోల నుంచే ఇంధనం కొనాలని సూచన
- రోజుకు 200 లీటర్ల డీజిల్‌కే అనుమతి

**న్యూఢిల్లీ,జూన్12,**

దేశంలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, పెద్ద కంపెనీలు ఇకపై పెట్రోల్ బంకుల నుంచి పెద్ద మొత్తంలో ఇంధనం కొనుగోలు చేయకుండా ఆంక్షలు విధించింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ ఆదేశాలు



జారీ చేసింది.ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో డీజిల్‌కు అసాధారణంగా డిమాండ్ పెరిగినట్లు ప్రభుత్వం గుర్తించింది.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**- నివాస కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘాల ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ - వివిధ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆహ్వాన పత్రాల అందజేత - ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ**

**- కుత్బుల్లాపూర్ అభివృద్ధికి వివేకానంద్ కృషి ప్రశంసనీయమని నాయకుల అభినందనలు**







**కుత్బుల్లాపూర్, జూన్ 12 ( నమస్తే భరత్ ):** ప్రజా సంక్షేమమే పరమావధిగా భావిస్తూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను శుక్రవారం ఆయన నివాస కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు ,, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యేకు అందజేయడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతి పత్రాలను సమర్పించారు. ప్రజల సమస్యలు, అవసరాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సంక్షేమం కోసం పనిచేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సేవలను అభినందించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని వారు పేర్కొన్నారు.



# ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్బంగా షాపూర్ నగర్ డివిజన్, రాజీవ్ గాంధీనగర్ గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు రాజీవ్ గాంధీ నగర్ మరియు శివాలయ నగర్లో అవగహన ర్యాలీ చేసారు.ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మాట్లాడుతు రాజ్యాంగ ప్రకారణ 21 ఎ ప్రకారం చదువుకోవాల్సిన హక్కు బాలలకు, చదివించాల్సిన బాధ్యత పెద్దలది అన్నారు కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్ నవత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అరగంట వానకే జలమయం.. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో వరద ప్రవాహం

**- బ్యాంక్ కాలనీ నుంచి వాజ్‌పేయి నగర్ వరకు రోడ్లపై ఉధృతంగా పారిన వర్షపు నీరు**

**- కాలువలను తలపించిన వీధులు.. రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**- ఎండలతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం.. లోతట్టు ప్రాంతాలకు మాత్రం ఇబ్బందులు**

**- డ్రైనేజీ వ్యవస్థపై మళ్లీ ప్రశ్నలు.. స్థానికుల్లో ఆందోళన**





**కుత్బుల్లాపూర్, జూన్ 12 ( నమస్తే భరత్ ):** శుక్రవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలను జలమయం చేసింది. బ్యాంక్ కాలనీ, పద్మానగర్ ఫేజ్--2, శ్రీరామ్ నగర్ కాలనీల ఎత్తైన ప్రాంతాల నుంచి భారీగా వర్షపు నీరు వాజ్‌పేయి నగర్ వైపు చేరడంతో రోడ్లన్నీ వరద ప్రవాహాలుగా మారాయి.భారీ వర్షానికి వీధులపై ఉధృతంగా నీరు పారడంతో రహదారులు కాలువలను తలపించాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై మోకాళ్ల లోతు వరకు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ రాకపోకలు సాగించారు.ఇటీవలి రోజులుగా మండుతున్న ఎండలతో అల్లాడిపోయిన ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, లోతట్టు ప్రాంతాల ప్రజలకు మాత్రం కొత్త కష్టాలను తెచ్చిపెట్టింది. ఎత్తైన ప్రాంతాల నుంచి ఒక్కసారిగా భారీగా వచ్చిన వరద నీరు ఇళ్ల ముందుకు చేరడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.చాలా కాలంగా ఈ ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల సమస్య కొనసాగుతోందని, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రతి భారీ వర్షానికీ ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. వర్షపు నీటితో ఉప్పొంగుతున్న వీధులు, ప్రవాహాన్ని తలపించే రహదారుల దృశ్యాలు స్థానికులను ఒకింత భయాందోళనకు గురిచేశాయి. మరోవైపు వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ప్రజలు ఎండల నుంచి ఉపశమనం పొందారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి కురిసిన ఈ భారీ వర్షం సాధారణ జనజీవనంపై ప్రభావం చూపింది.

# బీఎల్‌ఏలే కాంగ్రెస్ విజయానికి బలమైన పునాది

**- కుత్బుల్లాపూర్‌లో బీఎల్ఏ అవగాహన, శిక్షణ సదస్సులో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**- ప్రతి బూత్‌లో సమర్థవంతంగా పనిచేయాలి - ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్‌ఏల భాగస్వామ్యం తప్పనిసరి - నకిలీ ఓటర్ల తొలగింపులో అధికారులతో సమన్వయం అవసరం**

**- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం**





**కుత్బుల్లాపూర్, జూన్ 12 ( నమస్తే భరత్ ) :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేందుకు బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్‌ఏలు) పాత్ర అత్యంత కీలకమని మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎల్‌ఏ అవగాహన, శిక్షణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఏ శిక్షణ కార్యక్రమ ఇన్‌చార్జి ఎం.ఏ. ఫహీమ్తో కలిసి పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్, పార్టీ నిర్మాణంలో బూత్ స్థాయి కార్యకర్తలే కీలక శక్తిగా నిలుస్తారని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ పట్ల నిబద్ధతతో, సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి బీఎల్‌ఏ తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఓటరు జాబితాల పరిశీలనలో భాగంగా నకిలీ ఓటర్లను గుర్తించి తొలగించే ప్రక్రియలో బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌ఓలు), ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ సదస్సులో కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి హనుమంత్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ డివిజన్లకు చెందిన పార్టీ శ్రేణులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖమ్మంలో పాపపై జరిగిన ఘటనపై స్పందించని సోకాల్డిస్టులు

**- బి ఆర్ ఎస్ నాయకులు" ఇతర పార్టీ నాయకులు "ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్కడ?**

**- మరి కెసిఆర్ "కేటీర్ రాజీనామా చేయారా "ఆ ఘతుకానికి పాల్పడ్డది బి ఆర్ ఎస్ నాయకుడే కదా - బీజేపీ అని హిందుత్వం అని కాదు జరిగిన సంఘటనల పైన ఒకే విదంగా స్పందించాలి కదా - ఎంకనోళ్ళ వెంకటేష్"బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు**



**నమస్తే భారత్ షాద్ నగర్ జూన్12:**ఖమ్మం లో ఘత నాలుగు రోజుల క్రితం అభం శుభం తెలియని 12 సంవత్సరాల చిన్నారిపై మహ్మద్ గౌస్ అనే 45 సంవత్సరాల కామాందుడు" చిన్న పాపం పై అఘాయిత్యానికి పాల్పడి అది కప్పి పూచ్చుకోవడానికి ఆ పాపను మూడో అంతస్తూ నుండి కింద పడేసి చంపాలి అనుకున్న వాడిని ఏకంగా ఉరి తీయాలని ప్రభుత్వాని ,డిమాండ్ చేస్తూ ఈ ఘటనకు కారణం అయినా మహమ్మద్ గౌస్ బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన వాడు కాబట్టి బి ఆర్ ఎస్ నాయకులు కెసిఆర్ కానీ కేటీర్ కానీ బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చెయాలని డిమాండ్ చేస్తూ ఇప్పటి వరకు ఈ ఘటనపై పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన యూట్యూబ్ చానళ్ళు గాని ఇన్ఫిలెన్స్ ర్లు గాని ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించ్చారు ముఖ్యంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్కడ" తన కు ఈ సంఘటన గురించి తెలియదా లేదంటే మాట్లాడటానికి నోరు రావడం లేదా,, ఈ ఘాతుకానికి పాల్పడ్డది ఒక ముస్లిం అనా "ఎందుకు ఎవరు నోరు మేదపాట్లేదు అని పేర్కొన్నారు బీజేపీ వాళ్లకి ఒకలా స్పందిస్తారు వేరే పార్టీ లేక వేరే మతానికి చెందిన వారికి ఒకలా స్పందిస్తారా మీరు నిజాయితీ పక్షాన వున్నప్పుడు అందరికి ఒకేలా స్పందించాలి గా" అలా కాదు బీజేపీ వాళ్ళు ఏదైనా చేసినప్పుడే మేము స్పందస్తాము " వేరే పార్టీ వేరే మతానికి చెందిన వారి గురించి మేము మాట్లాడాము అప్పుడు మా కళ్ళు మూసుకు పోతాయ్ అని ఒప్పుకుంటారా సెక్యులర్ ముసుగులో వుండే మేడావులకు ఈ సంఘటన గురించి ఎందుకు చర్చించడం లేదువేరే టైం లో ప్రతి ఒక్కడూ హీరో ల ఫీల్ అయ్యి సోషల్ మీడియాలో పోస్టులు పెడతారు" టీవీ లో డిబిట్ లు పెడతారు ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారు మరి ఇప్పుడు ఏమైంది అని ఎంకనోళ్ళ వెంకటేష్ ఘాటుగా విమర్శలు చేశారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు.. ఫిరోజ్ ఖాన్‌పై కేసు

**- గాజులరామారంలోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు**

**- నిర్మాణం తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులకు అడ్డంకులు**

**- విధుల నిర్వహణలో ఆటంకం కలిగించారంటూ ఫిర్యాదు**

**- బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**





**కుత్బుల్లాపూర్, జూన్ 12 ( నమస్తే భరత్ ):** ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు నెహ్రూ నగర్‌కు చెందిన ఫిరోజ్ ఖాన్‌పై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. మండల రెవెన్యూ అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సంబంధిత సెక్షన్ల కింద క్రైమ్ నంబర్ 558/2026గా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గాజులరామారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 79లో ఉన్న ప్రభుత్వ భూమిని ఫిరోజ్ ఖాన్ అక్రమంగా ఆక్రమించి అక్కడ అనధికారిక నిర్మాణం చేపట్టినట్లు రెవెన్యూ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో జూన్ 11న సంబంధిత నిర్మాణాన్ని తొలగించేందుకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అధికారుల చర్యలను ఫిరోజ్ ఖాన్ అడ్డుకున్నారని, వారి విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా నిర్మాణాన్ని కూల్చివేస్తే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిస్తూ అధికారులను బెదిరించినట్లు ఆరోపించారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు ఆధారంగా ప్రభుత్వ అధికారులను వారి విధుల నిర్వహణలో అడ్డుకోవడం, బెదిరించడం తదితర ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని, దర్యాప్తు అనంతరం తదుపరి చర్యలు చేపడతామని పోలీసులు వెల్లడించారు.

# బానోతు నవీన్ కుటుంబానికి ఆర్థిక సాయం

**- రాష్ట్ర సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కుటుంభ భరోసా ఇంచార్జి సూరిబాబు**



**నమస్తే భారత్** :-మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన దివంగత ఫోటోగ్రాఫర్ కీ.శే. బానోతు నవీన్ కుటుంబ సభ్యులకు రూ.1,60,000 రాష్ట్ర సంఘ కుటుంబ భరోసా సహాయాన్నిది.శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కుటుంభ భరోసా ఇంచార్జి సూరిబాబు చేతులమీదుగా అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు.జిల్లా అధ్యక్షులు -- తోట సుభాష్.మరిపెడ మండల మాజీ అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్ మానుకోట మండల కోశాధికారి వంశీ.మరిపెడ మండల అధ్యక్షులు--జాటోతు నరేష్ మండల ప్రధాన కార్యదర్శి -- జాటోతు నరెందర్. రాష్ట్ర.కార్యవర్గ. సభ్యులు ,దశరథ మరిపెడ మండల ఫోటోగ్రఫీ సభ్యులు మధు, రేఖ రమేష్ తదితరులు.పాల్గొన్నారు

# తొర్రూరు డిఎంగా ప్రసూన లక్ష్మి



**నమస్తే భారత్ :**-తొర్రూరుతొర్రూరు ఆర్టీసీ డిఎం గా కె. ప్రసూన లక్ష్మి నియమితులయ్యారు.ఈ మేరకు ఆర్టీసీ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డిఎం గా ప్రసూన లక్ష్మీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు డిఎం గా పనిచేసిన పద్మావతి తార్నాక ఆర్టీసీ ఆసుపత్రి పిఓగా బదిలీపై వెళ్లారు. నూతన డిఎంకు సహచర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ.ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తానని, డిపో ఆదాయం పెంచేందుకు సిబ్బంది సహకారం అందించాలని కోరారు. డిమాండ్ ను బట్టి అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొర్రూరు డిపోను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

## సంపాదకీయం

### అమెరికాను మించి ఇజ్రాయెల్..!

భారత ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్ వెళ్లారు. ఈ పర్యటన భారత్‌కు అతి కీలకమైనదిగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్?ఇజ్రాయెల్ సంబంధాలు కేవలం ఆధునిక ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాదు.. దశాబ్దాలుగా రహస్య సహకారంతో ముడిపడి ఉన్నాయి. ఈ దౌత్య బంధం రక్షణ, సాంకేతికతల్లో కీలక పాత్ర పోషిస్తోంది.దౌత్య సంబంధాలు లేనప్పటికీ ఇజ్రాయెల్ 1971లో భారత్‌కు ఆయుధాలు, శిక్షణ అందించి అమెరికా ఒత్తిళ్లను ఎదిరించింది. ఈ రహస్య చర్య భారత విజయానికి ముఖ్య కారణమైంది. ఇది రెండు దేశాల మధ్య విశ్వాసానికి మొదటి గుర్తింపు.ఇక 1980లో పాకిస్తాన్ అణు కార్యక్రమాన్ని ఆపేందుకు ఇజ్రాయెల్ ధ్వంసా అధికారం సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదన భారత భద్రతా ఆందోళనలను పరిష్కరించే స్ఫూర్తిని చూపింది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన చర్చలు రెండు దేశాలను వ్యూహాత్మకంగా దగ్గర చేశాయి. ఇరు దేశాల బందాన్ని బలోపేతం చేశాయి.ఇక ఇటీవల ఆపరేషన్ సిందూర్‌కు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ఇచ్చింది. పాకిస్తాన్‌కు టర్కీ డ్రోన్లు అందించింది. వాటితో భారత్‌పై పాకిస్తాన దాడికి యత్నించింది. అదే సమయంలో ఇజ్రాయెల్ భారత్ యాంటీ డ్రోన్ టెక్నాలజీ అందించింది. దీంతో భారత సైన్య పాకిస్తాన్ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టింది. నెతన్యాహు గతంలో ఐక్యరాజ్యసమితిలో వాషింగ్టన్ కంటే ఢిల్లీనే ఎక్కువగా నమ్ముతామని చెప్పారు. రక్షణ, వ్యవసాయం, ఐటి రంగాల్లో సహకారం ఇప్పుడు అభివృద్ధి చెందుతోంది.ఈ చరిత్రాత్మక సంఘటనలు రెండు దేశాల సంబంధాన్ని విశ్వాసంతో బలపరుస్తున్నాయి. భవిష్యత్తులో సైబర్ భద్రత, డ్రోన్ సాంకేతికతల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఆశిస్తున్నాయి. ఇది భారత్ మధ్యప్రాచ్య వ్యూహంలో కీలకమవుతుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి కలిశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ఎయిర్‌పోర్టులో నెతన్యాహు భార్య కాషాయ రంగు దుస్తులు ధరించి వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో మోదీ పర్యటనపై ఒకవైపు సానుకూల విశ్లేషణలు వస్తుండగా కొందరు ఈ పర్యటనతో భారత్‌కన్నా ఎక్కువగా నెతన్యాహుకే లబ్ధి కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. మోదీ పర్యటన వెనుక రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు.గతంలో భారత్ ? ఇజ్రాయెల్ మధ్య సత్సంబంధాలు ఉండేవి కావు. పాలస్తీనాపై వ్యతిరేకత కారణంగా భారత్ ఇజ్రాయెల్‌ను దూరంగా ఉంచింది. అయితే పీవీ నర్సింహారావు పాలనలో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. బీజేపీ, సంఘ్ పరివార్ మొదటి నుంచి ఇజ్రాయెల్ అనుకూలంగా ఉనానయి. ఇజ్రాయెల్ ముస్లిం దేశాలకు వ్యతిరేకంగా యుద్ధాలు చేస్తుంది. అందుకే బీజేపీ, సంఘ్ ఇష్టపడతాయి.మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ, సాంకేతికతల్లో భారత్?ఇజ్రాయెల్ బంధం బలపడింది. తాజా పర్యటనలో ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగం చారిత్రకం. అయితే, విపక్షం ప్రభుత్వ వ్యతిరేకతతో బహిష్కరణ ప్రకటించింది.నెతన్యాహు బలహీన స్థితిలో ఉన్నారు. ఎన్నికలు జరిగితే ఓటమి అవకాశం ఎక్కువ. అవినీతి ఆరోపణలు, జుడీషియల్ సంస్కరణలపై ప్రతిపక్షుల వ్యతిరేకత, హమాస్ దాడి ముందు పదవి కోల్పోయే పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు వ్యతిరేకులు, సౌత్ ఆఫ్రికా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి అరెస్ట్ వారెంట్ కోరిందినెతన్యాహు మోదీ ఆహ్వానంతో తన ఇమేజ్‌ను మెరుగుపరచుకోవాలని భావించారు. భారత్ ప్రధాని సందర్శన ఆయనకు దేశీయ, అంతర్జాతీయ గౌరవాన్ని పెంచుతుంది. ఈ ప్రాంతంలో చర్చలు ? శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు.అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు. కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు.రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. ఈ సంబంధం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశంలో త్వరలో ప్రభుత్వానికి మధ్య ప్రభుత్వానికి సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. మరిన్ని చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అయితే, ఇరాన్‌పై అమెరికా దాడి సందర్భంలో ఇజ్రాయెల్ మద్దతు, గల్ఫ్ దేశాల ఒత్తిళ్లు భారత్‌ను కష్ట పరిస్థితిలో ఉంచవచ్చు.మోదీ పర్యటన భారత్ మధ్యప్రాచ్య వ్యూహాన్ని ప్రభావితం చేస్తుంది. ఇరాన్ వ్యతిరేక చర్యలకు మద్దతుగా కనిపించడం దీర్ఘకాలంలో దక్షిణ ఆసియా సంబంధాలను దెబ్బతీస్తుంది. రెండు దేశాల సహకారం లాభదాయకమైనా, భౌగోళిక రాజకీయాలు జాగ్రత్తలు పాటించాలి.

# 2047 కోట్లు.. 57కిమీ దూరం..!




విజయవాడ, : రైల్వే డిపార్ట్మెంట్, ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న అమరావతి రైల్వే లైన్ కోసం తెలంగాణ రైతుల నుంచి భూసమీకరణ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ –తెలంగాణ బోర్డర్‌లోని ఎర్రుపాలెం గ్రామం పరిధిలోని రైతులు అమరావతి రైల్వే లైన్ కోసం భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇప్పటికే దీనికోసం రైల్వే అధికారులు ఎర్రుపాలెం గ్రామస్తులతో పలు దఫాలు చర్చలు జరుపగా దాదాపు అందరూ ఒప్పుకొన్నట్టు అక్కడి స్థానికుడు, అడ్వకేట్ శ్రీనివాస్ తెలిపారు. నిజానికి ఈ ప్రాజెక్ట్‌లో సంక్లిష్టమైన భాగం ఈ భూ సేకరణ అని రైల్వే భావించింది. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల నుంచి ఏపీ ప్రభుత్వం ఆల్రెడీ సేకరికంచిన భూమి ఉంది. కానీ తెలంగాణలోని ఎర్రుపాలెంలో భూములు అమరావతి రైల్వే లైన్ కోసం ఇస్తారా అని అందరూ అనుమానించారు కానీ తెలంగాణ రైతులు మాత్రం దానికి దాదాపు అంగీకరించడంతో ఈ కొత్త రైల్వే లైన్‌కి అడుగు ముందుకు పడినట్టు అయింది.ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం గ్రామానికి శాతాబ్దాల చరిత్ర ఉంది. ఇక్కడికి సమీపంలో ఉన్న జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతనమైంది. ఇక్కడికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అయినప్పటికీ ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌లో పెద్దగా రైళ్లు ఆగవు. విజయవాడ –భద్రాచలం రోడ్డు మెము, విజయవాడ –డోర్నకల్ ప్యాసింజర్, గోల్కొండ ఎక్స్ ప్రెస్, కృష్ణా ఎక్స్ ప్రెస్ మాత్రమే ఇక్కడ రోజూ ఆగుతాయి. ఈ నాలుగు కాకుండా వారానికి రెండుసార్లు ప్రయాణించే చెన్నై –లక్నో ఎక్స్ ప్రెస్‌కి ఈ స్టేషన్‌లో హాల్ట్ ఉంది. చాలా రోజులుగా ఎర్రుపాలెం సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పద్మావతి, శాతవాహన, విజయవాడ –సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్‌లను ఎర్రుపాలెం స్టేషన్‌లో ఆపాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ అది ఒక డిమాండ్ గానే ఉండిపోతూ వచ్చింది. అమరావతి బైపాస్ రైల్వే లైన్ ఈ స్టేషన్ నుంచే ప్రారంభం అవుతుందని రైల్వే ప్రకటించడంతో ఎర్రుపాలెం వాసుల మైండ్‌లో కొత్త ఆశలు చిగురించాయి. ఈ లైన్ వల్ల ఎర్రుపాలెం స్టేషన్ హోదా మారి జంక్షన్ అవుతుంది. దానివల్ల అమరావతి వైపు వెళ్లే కొత్త రైళ్ళతోపాటు ఆల్రెడీ ఉన్న కొన్ని అదనపు రైళ్ళకు కూడా ఈ స్టేషన్‌లో హాల్టింగ్ ఇచ్చి తీరాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ఊరు కూడా డెవలప్ అవుతోందని ఇక్కడి రైతులు భావిస్తున్నట్టు రెడ్డి అనే మరో గ్రామస్తుడు తెలిపారు. మొదట కాస్త ఇబ్బందిగా ఫీల్ అయినా మూడు నాలుగు దఫాల మీటింగ్స్ తర్వాత తమ భూములు కొత్త రైల్వే లైన్ కోసం ఇవ్వడానికి ఇక్కడి రైతులు ఒప్పుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న భూములు మార్కెట్ ధరలకు మూడు రెట్లు పరిహారం లభించనున్నట్టు కొందరు గ్రామస్తులు తెలిపారు. భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తమ భూములను ఇవ్వడానికి వీరు ఒప్పుకొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్‌లో కూడా భూసేకరణ జరగాల్సి ఉన్నా అది పెద్దగా సంక్లిష్టం కాదు. ఆల్రెడీ అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన భూమి ఉంది. ఇది కాక మరికొన్ని గ్రామాల్లో భూసేకరణ జరగాల్సి ఉన్నా ఏపీ ప్రభుత్వం ఆల్రెడీ ఆ పనిలో ఉంది. రైల్వే పరంగా కృష్ణా నదిపై నిర్మించాల్సి ఉన్న కొత్త బ్రిడ్జి ఒక్కటే పెద్ద పని. ఈ ప్రాజెక్ట్ కోసం 2047 కోట్ల బడ్జెట్ కేటాయించింది రైల్వే. దీనికి 2024లోనే అప్రూవల్ వచ్చేసింది. తెలంగాణాలోని ఖమ్మం జిల్లాకు చెందిన ఎర్రుపాలెం నుంచి ఏపీ లోని గుంటూరు జిల్లాకు చెందిన నంబూరు వరకూ అమరావతి రైల్వే లైన్ నిర్మిస్తారు. ఈ రెండు స్టేషన్‌ల మధ్య కొత్తగా 10 స్టేషన్‌లు రానుండగా వాటిలో ఏపీ రాజధాని అమరావతి ఒకటి. 2029 జనవరి నాటికి ఈ రైల్వే లైన్ పూర్తి అయ్యేలా ప్రణాళికలు జరుగుతున్నాయి.

## మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

### పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యుల బెంబేలు

న్యూఢిల్లీ, : దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది.

అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది.

ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.

# డిజిటల్ ఇండియా చట్టం...




ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం పెను సవాలుగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మైనర్లు లేదా చిన్న పిల్లలు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనే ఆందోళనల నేపథ్యంలో వయస్సు ఆధారిత పరిమితులువిధించే అంశంపై ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తోంది. ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన సూచించారు.సోషల్ మీడియా వేదికలు యువతపై చూపిస్తున్న ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే దిశగా చట్టాలు చేశాయి. భారత్‌లో కూడా ఇటువంటి నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. “పిల్లల భద్రత విషయంలో మేము రాజీ పడము. సోషల్ మీడియా వాడకానికి కనీస వయస్సు ఎంత ఉండాలనే దానిపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాము. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు కానీ, లోతైన చర్చలు మాత్రం జరుగుతున్నాయి” అని స్పష్టం చేశారు.చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, సైబర్ బుల్లింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అశ్లీల కంటెంట్ లేదా హానికరమైన గేమింగ్ యాప్‌లు పిల్లల దారి మళ్లిస్తున్నాయని తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్లు నిండిన వారు ఖాతా తెరవవచ్చని చెబుతున్నప్పటికీ, వయస్సును ధృవీకరించే బలమైన వ్యవస్థలు లేవు. దీనివల్ల పదేళ్ల లోపు పిల్లలు కూడా తప్పుడు వివరాలతో లాగిన్ అవుతున్నారు. ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త నిబంధనల వల్ల ‘ఏజ్ వెరిఫికేషన్’ ప్రక్రియ మరింత కఠినతరం కానుంది. అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా సోషల్ మీడియా (సంస్థలపై కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పిల్లల డేటాను ఎలా సేకరిస్తున్నాయి? వారికి ఎటువంటి కంటెంట్‌ను చూపిస్తున్నాయి? అనే దానిపై నిఘా పెరిగింది. భారత్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ప్రతిపాదిత ‘డిజిటల్ ఇండియా చట్టం’ లో భాగంగా సోషల్ మీడియా సంస్థలకు జవాబుదారీతనాన్ని పెంచాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వం కేవలం నిషేధాలకే పరిమితం కాకుండా, డిజిటల్ అక్షరాస్యతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ అల్గారిథమ్‌లను మార్చుకోవాలని, పిల్లలకు హాని కలిగించే కంటెంట్ రాకుండా చూడాలని మంత్రి సూచించారు. ఒకవేళ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఇంటర్నెట్ స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలగకుండా చూడటం కూడా ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది.మొత్తానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి. డిజిటల్ ఇండియా చట్టం భారతదేశం నుండి దాని మొత్తం చరిత్రలో వెలువడే అత్యంత ముఖ్యమైన ఐటీ చట్టం అవుతుంది మరియు రాబోయే దశాబ్దం లేదా రెండు దశాబ్దాల పాటు మొత్తం దేశం యొక్క డిజిటల్ చట్టాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ కొత్త చట్టంతో, దేశం తన డిజిటల్ చట్టాలను భవిష్యత్తుకు అనుగుణంగా మార్చుకోవాలని మరియు వ్యాపారాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి వీలు కల్పించాలని ఆశిస్తోంది. అదనంగా, డిజిటల్ ఇండియా చట్టం యొక్క ముసాయిదా రూపకల్పనలో అనేక మంది వాటాదారులను (పౌరులను) పాల్గొనడానికి మరియు సంప్రదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది, దీని నియమాలు మరియు చట్రం కనీసం వచ్చే దశాబ్దం పాటు దేశంలో సమగ్ర ఐటీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చూసుకోవాలి.అయితే, అంతిమ లక్ష్యం పౌరుల గోప్యతా హక్కుల కోసం బలమైన చట్టాలను నిర్ధారించడం మరియు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించడం మాత్రమే కాదు – డిజిటల్ ఇండియా చట్టం భారతీయ వ్యాపారాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దేశాన్ని ప్రపంచవ్యాప్త డిజిటల్ పవర్‌హౌస్‌గా మార్చడానికి రూపొందించబడింది. డిజిటల్ ఇండియా చట్టం చుట్టూ కేంద్రీకృతమై, భారతదేశం 2026 నాటికి ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సాధించగలదని చంద్రశేఖర్ విశ్వసిస్తున్నారు. భారత పార్లమెంటు నవంబర్ 2022లో ప్రతిపాదించబడిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2022 తో పాటు డిజిటల్ ఇండియా చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తోంది . ఈ రెండు చట్టాలు ఒకదానికొకటి కలిసి పనిచేస్తాయి, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు భారతదేశంలో వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తుంది.2000 నాటి ఐటీ చట్టం చాలా కాలం చెల్లినది మరియు దాని ప్రారంభంలో “ఇంటర్నెట్” గురించి దాదాపుగా ప్రస్తావించబడలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న దేశం అనే స్థాయికి చేరుకుంటున్నందున, , కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మాత్రమే నిర్వచించబడిన నియమాలు ఉన్నాయి. సమాచార భాగస్వామ్యాన్ని సులభతరం చేసే లేదా ఆన్‌లైన్ సేవలను అందించే ఏదైనా కంపెనీ లేదా ప్లాట్‌ఫారమ్‌ను మధ్యవర్తులు అంటారు. ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను “స్వచ్ఛమైన మధ్యవర్తులు”గా వర్గీకరించారు మరియు కలిసి సమూహం చేశారు.మూడవ పక్షాల నుండి ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం లేదా ఇతర కంటెంట్ ఉల్లంఘనలకు సంబంధించి ఆన్‌లైన్ మధ్యవర్తులకు “సేఫ్ హార్బర్” రోగనిరోధక శక్తిని తొలగించడంగతంలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఆన్‌లైన్ మధ్యవర్తులకు “సేఫ్ హార్బర్” చట్టపరమైన రోగనిరోధక శక్తి ఇవ్వబడింది, వారి సంబంధిత ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేయబడిన మూడవ పక్ష కంటెంట్‌పై వారికి ఎటువంటి నియంత్రణ లేనందున వాటిని సమర్థవంతంగా రక్షించింది. అయితే, మధ్యవర్తులకు రోగనిరోధక శక్తి ఇవ్వబడినందున, వారికి మూడవ పక్ష కంటెంట్ యొక్క నియంత్రణ లేదు, ఇది తరచుగా వాస్తవ తనిఖీ లేకపోవడం మరియు కంటెంట్ ఉల్లంఘనలను తొలగించకపోవడానికి దారితీస్తుంది.డిజిటల్ ఇండియా చట్టం ప్రకారం, ప్రతి మధ్యవర్తి వర్గం కొత్త నిబంధనలకు లోబడి ఉంటుంది,డిజిటల్ ఇండియా చట్టం కింద సైబర్ బెదిరింపు, వంచన, గుర్తింపు దొంగతనం , మోసం, డాక్సింగ్ మరియు హానికరమైన అనధికార వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి కొత్త రకాల సైబర్ నేరాలను కొత్త క్రిమినల్ నేరాలుగా వర్గీకరించాలని ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ యోచిస్తోంది . గతంలో, ఈ నేరాలకు జరిమానాలు విధించేవారు మరియు ఐటీ చట్టం ద్వారా నేరంగా పరిగణించబడలేదు.డిజిటల్ స్థలం (బిగ్ టెక్) యొక్క గుత్తాధిపత్యాన్ని తొలగించడంమరియు స్థానిక స్టార్టప్‌ల నుండి న్యాయమైన పోటీని మరియు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అనుమతించడం.పెద్ద యాడ్‌టెక్ కంపెనీలను నియంత్రించే ఇలాంటి సందర్భంలో, డిజిటల్ ఇండియాప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కోట్లాది మంది భారతీయ విద్యార్థులు, యువత భవిష్యత్తుపై ప్రభావం చూపనుంది. తల్లిదండ్రులు, విద్యావేత్తలు మాత్రం ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని స్వాగతిస్తున్నారు.

శనివారం
జూన్, 13 , 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ మెరుగ్గా ఉండేది: కేటీఆర్

- కొంపల్లి శ్వేతశుభం రెసిడెన్సీ వాసుల సమస్యలపై స్పందన
- త్రాగునీటి సరఫరా, ట్రాఫిక్ కష్టాలను వివరించిన ఐటీ ఉద్యోగులు
- నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులు పునఃప్రారంభించాలన్న విజ్ఞప్తి
- ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో విస్తరణ సాధిస్తామని హామీ







**కొంపల్లి, జూన్ 12 ( నమస్తే భరత్ );** :కొంపల్లి పరిధిలోని శ్వేతశుభం రెసిడెన్సీకి చెందిన ఐటీ ఉద్యోగులు, నివాసితులు శుక్రవారం బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నివాసితులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రోజు విడిచి రోజు త్రాగునీటి సరఫరా జరిగేదని, ప్రస్తుతం ఐదు రోజులకోసారి కూడా తక్కువ ఒత్తిడితో నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల గృహ అవసరాలు తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే బోయిన్‌పల్లి--సుచిత్ర--కొంపల్లి--మేడ్చల్ మార్గంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పర్యవేక్షణ లోపంతో గత రెండేళ్లుగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఫలితంగా రోజువారీ ప్రయాణాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మెట్రో రైలు విస్తరణలో భాగంగా కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు మెట్రో సేవలను విస్తరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదని నివాసితులు తెలిపారు. ఉత్తర హైదరాబాద్‌లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల కారణంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అసెంబ్లీలోనూ, ఇతర వేదికలపైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పటికీ స్పందన కనిపించడం లేదని తెలిపారు. నివాసితుల సమస్యలను విన్న కేటీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి, నగరాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దామని అన్నారు. అయితే ప్రస్తుతం మౌలిక సదుపాయాల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. శ్వేతశుభం రెసిడెన్సీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ తరపున పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. త్రాగునీటి సరఫరా సమస్య పరిష్కారంతో పాటు నిలిచిపోయిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పునఃప్రారంభం అయ్యేలా కృషి చేస్తామని, ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో విస్తరణ సాధించే దిశగా ఉద్యమిస్తామని తెలిపారు.

# ప్రజారోగ్య రక్షణలో వైద్యుల పాత్ర కీలకం



**నమస్తే భారత్ :-**తొర్రూరుప్రజా ఆరోగ్య రక్షణలో వైద్యుల పాత్ర కీలకమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు.తొర్రూరు ఏరియా ఆసుపత్రికి బదిలీపై వచ్చిన జనరల్ సర్జన్ డాక్టర్ అలువాల విజయ్ కుమార్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు .ఆయనకు సహచర వైద్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సూపరిటెండెంట్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ వైద్యుల చేరిక పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తుందని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రేమ పూర్వకంగా వ్యవహరించి వైద్యం అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని కోరారు. డాక్టర్ విజయ్ కుమార్ తొర్రూరు ప్రాంత ప్రజలకు సుపరిచితులని, వారి అనుభవం ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ శంకర్, అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో కాంగ్రెస్ శ్రేణులు కీలక పాత్ర పోషించాలి

- కొంపల్లిలో బూత్ స్థాయి ప్రతినిధులకు అవగాహన, శిక్షణ శిబిరం
- బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు
- ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచన
- పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు





**కుత్బుల్లాపూర్, జూన్ 12 ( నమస్తే భరత్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ స్థాయి ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ప్రతినిధులకు అవగాహన, శిక్షణ శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకుడు, తెలంగాణ ఆహార సంస్థ చైర్మన్ ఫహీం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త ఏపీ మిథున్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలంటే ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావడంతో పాటు, తప్పుల సవరణ, మార్పులు, చేర్పుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకొని పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా పార్టీకి బలమైన ఓటరు ఆధారాన్ని ఏర్పరచుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ ఉపాధ్యక్షుడు బొంగునూరి కిషోర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే యూనిఫాంలు పంపిణీ చేయాలి

- జగద్గిరిగుట్ట జెడ్పీ ఉన్నత పాఠశాల పరిశీలనలో సీపీఐ నేతల డిమాండ్
- పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు దుస్తులు అందించాలని విజ్ఞప్తి
- జీవశాస్త్ర ఉపాధ్యాయుల కొరతతో బోధనకు ఆటంకం
- పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన




**జగద్గిరిగుట్ట, జూన్ 12 ( నమస్తే భరత్ ):** ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభానికి కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన యూనిఫాంలు ఇప్పటికీ పంపిణీ కాకపోవడం ఆందోళనకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని తెలుసుకునేందుకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పార్టీ నాయకుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను పరిశీలించిన అనంతరం ఉమా మహేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే అవసరమైన బోధన సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యలు ఉన్నట్లు తమ పరిశీలనలో గుర్తించామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు యూనిఫాంలను తక్షణమే పంపిణీ చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎం. సహదేవరెడ్డి, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, సీపీఐ నాయకులు కృష్ణ, శ్రీనివాస్ చారి, యువజన నాయకులు కార్తీక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో డంపింగ్ యార్డ్ చెల్లింపులపై అక్రమాల ఆరోపణలు

- సిఎంసి కమిషనర్‌కు సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ ఫిర్యాదు
- రూ. 3.40 కోట్ల చెల్లింపులపై సమగ్ర విచారణకు విజ్ఞప్తి
- టెండర్లు, బిల్లులు, జీఎస్టీ నమోదుల పరిశీలన కోరిన ఫిర్యాదుదారు
- పలువురు ప్రస్తుత, మాజీ అధికారుల పాత్రపై విచారణ డిమాండ్
- ప్రజాధనం దుర్వినియోగం తేలితే రికవరీతో పాటు చర్యలు తీసుకోవాలని వినతి



**నిజాంపేట్, జూన్ 12: ( నమస్తే భరత్ )** నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో డంపింగ్ యార్డ్ నుంచి జవహర్‌నగర్‌కు చెత్త రవాణా కాంట్రాక్టులు, బిల్లుల చెల్లింపులు, రికార్డుల నిర్వహణలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెలువడిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ సిఎంసి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, 2023 నుంచి 2025 మధ్యకాలంలో డంపింగ్ యార్డ్ చెత్త రవాణా కాంట్రాక్టులకు సంబంధించి సుమారు రూ.3.40 కోట్ల మేర చెల్లింపుల్లో అవకతవకలు జరిగి ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. అసలు కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన నిధులు ఇతర సంస్థల పేర్లతో మళ్లించబడ్డాయనే ఆరోపణలపై లోతైన విచారణ నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. ఫిర్యాదులో అప్పటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధీరజ్ కుమార్, మాజీ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ సబీర్ అలీతో పాటు సంబంధిత అధికారుల పాత్రను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ రవాణా కాంట్రాక్టులు, టెండర్ ప్రక్రియ, బిల్లుల చెల్లింపులు, మెజర్‌మెంట్ బుక్స్, జీఎస్టీ నమోదులు, బ్యాంకు ఖాతాల లావాదేవీలు సహా అన్ని సంబంధిత పత్రాలు, రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు. అలాగే, జేఎంసీ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట కాకుండా జే ఎం సీ కన్స్ట్రక్షన్ పేరుతో రికార్డులు నిర్వహించినట్లు అనుమానాలు ఉన్నాయని, దీనిపై కూడా ప్రత్యేకంగా విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఫిర్యాదులో ప్రస్తావించినట్లు తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నిధులను తిరిగి రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, 2020 నుంచి 2025 వరకు జరిగిన సివిల్ వర్క్స్, డంపింగ్ యార్డ్‌కు సంబంధించిన అన్ని చెల్లింపులపై స్వతంత్ర, పారదర్శక విచారణ నిర్వహించి బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరారు.

# ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి

- నకిలీ విత్తనాలను అరికట్టాలి
- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్




**నమస్తే భారత్ :-**తొర్రూరుతొర్రూరు 12 జూన్ డివిజన్ కేంద్రంలోని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతుల ఎరువుల ధరల ను తగ్గించాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని సంఘ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రాస్తారోకో ను ఉద్దేశించి అఖిలభారత రైతుకూలీ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం రైతుల ఎరువుల ధరల ను వెంటనే తగ్గించాలి. అంతేకాకుండా నకిలీ విత్తనాలను అరికట్టాలి. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లను ఇవ్వాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఎరువుల ధరలను పెంచడం ఆమానుషమని అన్నారు.అదేవిధంగా ఎరువుల దుకాణాలపై అధికారులు నిరంతరం పర్యావేక్షించాలని డిమాండ్ చేశారు. అధికారులు రైతులకు నిరంతరంగా అందుబాటులో ఉండాలని అన్నారు. అదేవిధంగా రైతులకు యురియా పై ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా హామీ పథకం కింద కూలీలను రైతాంగానికి అనుసంధానం చేయాలని వారు అన్నారు. ఇంకా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న పాల్గొని మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల ను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రైతు కూలీ సంఘం మరియు పార్టీగా దశలవారీగా అనేక ఆందోళన కార్యక్రమాలను చేస్తామని హెచ్చరించారు. నాయకులు చిరా యాకన్న, నక్కయాకన్న , తండ సురేష్, షాజహాన్, రమేష్, శ్రీను, ఉపేంద్ర, మల్లమ్మ, యాకమ్మ, ఎల్లయ్య. రాములు తదితరులు పాల్గొన్నారు

# మహబూబాద్ ములుగు ఎం జె పి బి సి వెల్ఫేర్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం


**నమస్తే భారత్ :-**మరిపెడ వరంగల్ లోని రంగసాయిపేటలో ఆర్టీవో జంక్షన్ సమీపంలో గల ఎం జె పి మహిళా డిగ్రీ కళాశాల లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నవని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.వి.ఎన్.చారి ప్రకటించారు. పాత వరంగల్ జిల్లా విద్యార్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని అన్ని సదుపాయాలతో ఉచిత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ పాసై దోస్తులో రిజిస్ట్రేషన్ చేసుకుని ఏ కళాశాలలోనూ ఆప్షన్ ఇవ్వని విద్యార్థులు వెంటనే తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో వచ్చి బీకాం సి ఏ, ఎంపీసీ, ఎంపిసిఎస్, ఎం ఎస్ సిఎస్, ఎం ఎస్ డి ఎస్ బి జెడ్ సి, బి.ఏ కోర్సు ల్లో అడ్మిషన్. పొందగలరు. వివరాలకు. 98666 10429 ,9676817038,8130594460 నంబర్లకు సంప్రదించగలరుడా.ఎన్.వి.ఎన్.చారి ప్రిన్సిపాల్

# ఆపద నిర్వహణలో విశిష్ట సేవలకు నేతాజీ పురస్కారం

- అర్హులైన వ్యక్తులు, సంస్థల నుంచి నామినేషన్ల ఆహ్వానం
- విపత్తు నిర్వహణలో విశేష కృషికి జాతీయ స్థాయి గుర్తింపు
- స్వీయ, మూడవ పక్ష నామినేషన్లకు అవకాశం
- ఏడాది పొడవునా జాతీయ పురస్కారాల వేదికలో దరఖాస్తుల స్వీకరణ




**కొంపల్లి, జూన్ 12 ( నమస్తే భారత్ ):** విపత్తు నిర్వహణ రంగంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రదానం చేసే నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆపద నిర్వహణ పురస్కారానికి నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు కొంపల్లి సర్కిల్-56 డిప్యూటీ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రకటిస్తారని పేర్కొన్నారు. విపత్తు నిర్వహణకు సంబంధించిన సిద్ధత, రక్షణ చర్యలు, సహాయక కార్యక్రమాలు, పునరావాసం, నివారణ, ప్రమాద ప్రభావాల తగ్గింపు, పరిశోధన, ఆవిష్కరణలు, సామర్థ్య వృద్ధి వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ పురస్కారం ద్వారా సత్కరిస్తారని తెలిపారు. వ్యక్తిగత విభాగంలో ప్రశంసా పత్రం, పతకం అందజేయగా, సంస్థాగత విభాగంలో ప్రశంసా పత్రం, ఫలకాన్ని ప్రదానం చేస్తారని వెల్లడించారు. నామినేషన్లు ఏడాది పొడవునా జాతీయ పురస్కారాల వేదిక ద్వారా స్వీకరిస్తారని, స్వీయ నామినేషన్లతో పాటు మూడవ పక్షం ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. విపత్తు నిర్వహణ రంగంలో విశేష కృషి చేసిన అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మీడియా ప్రతినిధులను డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



## రాత్రి పూట కొందరికి చిన్న శబ్దాలు కూడా పెద్దగా ఎందుకు వినిపిస్తాయి..?

చెవిలో ఉండే మైనం (ఇయర్‌వాక్స్) సహజంగా ఉత్పత్తి అవుతుంది. ఇది చెవి కెనాల్‌ను శుభ్రంగా ఉంచే, బ్యాక్టీరియాల నుంచి రక్షించే పదార్థం. ఇది చెవిని తడిగా ఉంచి రక్షణ కల్పిస్తుంది. సాధారణంగా డ్రై వాక్స్, వెట్ వాక్స్ అని రెండు రకాలుగా ఉంటుంది. అయితే ఇది అధికంగా పేరుకుపోతే జుచీ వైద్యుల సహాయం అవసరం అవుతుంది. ఎక్కువగా గులిమి పేరుకుపోతే వినికిడి తగ్గడం, చెవిలో బ్లాక్ అయిన భావన, నొప్పి, మోగుతున్న శబ్దం (రింగింగ్), తల తిరగడంవంటి సమస్యలు కలుగుతాయి. పగటి సమయంలో ట్రాఫిక్, మాట్లాడే శబ్దాలు, సంగీతం వంటి బాహ్య శబ్దాలు మనకు వినిపించే అసహజ శబ్దాలను(టిన్నిటస్) కప్పిపుచ్చుతాయి.కానీ రాత్రి సమయంలో నిశ్శబ్దం పెరిగే కొద్దీ ఈ శబ్దాలు మరింత స్పష్టంగా వినిపిస్తాయి. దీనిని ఆడిటరీ గెయిన్ అని అంటారు. అంటే మెదడు వినికిడి లోపాన్ని భర్తీ చేయడానికి తన సున్నితత్వాన్ని పెంచుతుందన్నమాట. దీనివల్ల చెవిలో వినిపించే శబ్దం మరింత తీవ్రంగా అనిపిస్తుంది.

మెదడు కార్యకలాపాలతో సంబంధం..: రాత్రి సమయంలో నిశ్శబ్ద వాతావరణంలో టిన్నిటస్ తీవ్రత పెరుగుతుంది. దీని వల్ల నిద్ర చక్రం దెబ్బతింటుంది. ముఖ్యంగా లోతైన నాన్-రెమ్ నిద్ర దశలు తగ్గిపోతాయి. ఫలితంగా ఉదయం అలసట, రక్తపోటు, ఆందోళన పెరగడం వంటి సమస్యలు వస్తాయి. కొన్ని సందర్భాల్లో ఇది ఇన్సోమ్నియా (నిద్రలేమి)కి కూడా దారితీస్తుంది. టిన్నిటస్ కేవలం చెవికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు, ఇది మెదడు కార్యకలాపాలతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. ఆడిటరీ, లింబిక్ వ్యవస్థల్లో అసాధారణ కార్యకలాపాలు మెదడును పూర్తిగా విశ్రాంతి పొందనీయవు. రాత్రి ప్రారంభంలో కొంత తగ్గినా, తర్వాతి గంటల్లో ముఖ్యంగా తేలికపాటి నిద్రలో మళ్లీ శబ్దం పెరుగుతుంది. రోజుకు సుమారు 8.5 గంటల నిద్ర అందేలా చూడడం టిన్నిటస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. తక్కువ లేదా ఎక్కువ నిద్ర ఈ సమస్యను మరింత పెంచుతుంది. ఈ సమస్య ఉన్నవారు ఉదయాన్నే మత్తుగా ఉండడం, దృష్టి లోపించడం, నిద్రలేమి లక్షణాలు అనుభవించడం సాధారణంగా కనిపిస్తుంది.

సౌండ్ థెరపీ ఉపయోగకరం..: ఇక టిన్నిటస్ సమస్యను తగ్గించేందుకు సౌండ్ థెరపీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వైట్ నాయిస్ మెషీన్లు, ఫ్యాన్ శబ్దం లేదా వర్షం, సముద్ర అలల వంటి శబ్దాలు వినడం వల్ల చెవిలోని రింగింగ్ తగ్గుతుంది. ఇవి పగటి సమయంలో ఉన్న శబ్ద వాతావరణాన్ని అనుకరిస్తాయి. నిద్రకు ముందు సరైన అలవాట్లు కూడా కీలకం. నిద్రకు రెండు గంటల ముందు స్క్రీన్‌లకు దూరంగా ఉండాలి. బ్లూ లైట్ నిద్రను భంగం చేస్తుంది. మృదువైన లైటింగ్, హెర్బల్ టీ (కెఫీన్ లేకుండా), 4-7-8 శ్వాస వ్యాయామం (4 సెకన్లు లోపలికి శ్వాస, 7 సెకన్లు ఆపడం, 8 సెకన్లు బయటకు వదలడం) వంటి పద్ధతులు నాడీవ్యవస్థను ప్రశాంతం చేస్తాయి. తలను సుమారు 30 డిగ్రీల ఎత్తులో ఉంచి పడుకోవడం కూడా ఉపశమనం ఇస్తుంది. అలాగే కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ (జడీ) ద్వారా టిన్నిటస్‌పై స్పందనను మార్చుకోవచ్చు. గైడెడ్ సెషన్లు లేదా యాప్స్ ద్వారా ఈ శబ్దాన్ని నియంత్రించుకోవడం సాధ్యమవుతుంది.

జీవనశైలి మార్పులు అవసరం..: వీటితో పాటు జీవనశైలిలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. ఉప్పు, మద్యం వినియోగాన్ని తగ్గించడం మంచిది, ఎందుకంటే ఇవి టిన్నిటస్ తీవ్రతను పెంచుతా యి. భారీ వ్యాయామాన్ని పగటి సమయంలో చేయడం ఉత్తమం. శబ్దం అధికంగా ఉండే ప్రదేశాల్లో చెవులను రక్షించేందుకు ఇయర్ ప్లగ్స్ ఉపయోగించాలి. వినికిడి లోపం అనుమానం ఉంటే ఆడియో గ్రామ్ పరీక్ష చేయించుకోవాలి. హియరింగ్ ఎయిడ్స్ వాడడం ద్వారా టిన్నిటస్ శబ్దం సుమారు 50 శాతం వరకు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. చికిత్స లేకుండా టిన్నిటస్ కారణంగా వచ్చే నిద్రలేమి దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. స్ట్రోక్ ప్రమాదం, మానసిక సమస్యలు, దీర్ఘకాల అలసట, డిమెన్షియా వంటి సమస్యలతో కూడా సంబంధం ఉందని పరిశోధనలు సూచిస్తు న్నాయి. అయితే సరైన చికిత్స, జీవనశైలి మార్పులు, నిపుణుల మార్గదర్శకత్వంతో ఈ సమస్యను నియంత్రించుకోవచ్చు. ప్రశాంత మైన శబ్దాలతో నిద్ర వాతావరణాన్ని సృష్టించడం ద్వారా మెరుగైన నిద్రను తిరిగి పొందవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

## డాటాను తెగవాడేస్తున్నారు!

### 2025లో నెలకు దేశీయ సరాసరి డాటా వినిమయం 31 జీబీలు




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా డాటా వినిమయం వాయువేగంతో దూసుకుపోతున్నది. సరాసరిగా నెలకు సగటు భారతీయుడు 31 జీబీల డాటాను వినియోగిస్తున్నారు. 2024లో 27.5 జీబీల డాటాను వినియోగిస్తుండగా..ఆ తర్వాత ఏడాది 2025లో ఇది 10 శాతం ఎగబాకి 31జీబీలకు చేరుకున్నదని టెలికాం పరికరాల తయారీ దిగ్గజం నోకియా తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. 13వ ఎడిషన్‌గా నోకియా వార్షిక మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్‌ను మంగళవారం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా నెలవారీ 5జీ డాటా ట్రాఫిక్ 70 శాతం ఎగబాకి 12.9 ఎక్సాబైట్స్‌కి చేరుకున్నట్టు తెలిపింది. మొత్తం మొబైల్ బ్రాడ్ బ్యాండ్ యూజర్లలో 47 శాతం 5జీ యూజర్లే ఉన్నారు. 2025లో సరాసరి నెలవారీ మొబైల్ డాటా వినిమయం 31జీబీలకు చేరుకున్న దని, గడిచిన ఐదేండ్లలో సరాసరిగా 18 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు వేగవంతంగా విస్తరిస్తుం డటం, ఏఐ అప్లికేషన్లు, 4కే వీడియో స్ట్రీమింగ్, క్లౌడ్ గేమింగ్‌లకు ఉన్న డిమాండ్ వల్లనే డాటా వినిమయం ఊపందుకున్న దని పేర్కొంది. 5జీ సబ్‌స్క్రైబర్లలో ప్రపంచంలో రెండో స్థానంలో భారత్ నిలువగా, అలాగే 5జీ డాటా వినిమయంలోనూ, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ కలిగివున్నవారిలో కూడా సెకండ్ ప్లేస్‌లో ఉన్నది.మెట్రో నగరాల్లో 5జీ అందుబాటులోకి రావడంతో ఇక్కడ వినియోగిదారులు భారీగా పెరిగారు. మొత్తం మొబైల్ వినిమయంలో ఈ వాటా 58 శాతానికి పైగా ఉన్నది. 2025 చివరినాటికి దేశవ్యాప్తంగా 89 కోట్ల 4జీ డివైజ్‌లు ఉ ఒడగా, 38.3 కోట్ల 5జీ డివైజ్‌లు ఉన్నాయి.

## పెందలాడే తింటేనే..



ఉదయం పెందలాడే నిద్ర లేవటం, రాత్రి పెందలాడే పడుకోవటం ఎంతో మంచిదని డాక్టర్లు తరచూ చెబుతున్నదే. ఇది భోజనానికీ వర్తిస్తున్నట్టు ఫ్రాన్స్ అధ్యయనం పేర్కొంటున్నది. ఉదయం 8 గంటలకు తొలి భోజనం (అల్పాహారం)తో ఆరంభించి రాత్రి 8 గం టలకు చివరి భోజనంతో తిండి తినటాన్ని ముగిస్తే గుండె, రక్తనా ళాలకు మేలు చేస్తున్నట్టు బయటపడింది మరి. రోజులో తొలి భోజనం ఆలస్యమవుతున్నకొద్దీ.. ప్రతి గంటకూ 6% చొప్పున గుండెజబ్బు ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఉదాహరణకు ఉదయం 8 గంటలకు అల్పాహారం చేసేవారితో పోలిస్తే ఉదయం 9 గంటలకు టిఫిన్ తినేవారికి 6% ఎక్కువగా గుండెజబ్బు వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు తేల్చారు. ఇక రాత్రి 8 గంటలకు ముందే చివరి భోజనం చేసేవారితో పోలిస్తే రాత్రి 9 గంటల తర్వాత భోజనం చేసేవారికి గుండెజబ్బు ముప్పు 28% ఎక్కువగా ఉంటుండటం గమనార్హం. కాబట్టి ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కొక్కరి ఆహార అవసరాలు ఒక్కోలా ఉన్నప్పటికీ వేళకు తినటం, భోజనానికీ భోజనా నికీ మధ్య తగినంత విరామం ఉండేలా చూసుకోవటం, పడుకునే ముందు మరీ ఎక్కువగా తినకపోవటం మంచిదని చెబుతున్నారు. అల్పాహారం, చివరి భోజనం పెందలాడే పూర్తి చేస్తే రాత్రి పూట తగినంత సేపు ఉపవాసం ఉన్నట్టు అవుతుంది. అలాగే త్వరగా, క్రమం తప్పకుండా, నిర్ణీత వేళల ప్రకారం ఆహారం తీసుకోవటం వల్ల శరీరంలోని వివిధ అవయవాల జీవగడియారాలు సమ్మిళితమవు తాయి. ఇవి రక్తపోటు వంటి గుండె జీవక్రియ పనితీరు మీద ప్రభావం చూపుతున్నాయని అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి. ఫలితంగా గుండెజబ్బుల ముప్పు సైతం తగ్గుతున్నదన్నమాట.

## నిజమైన కార్మికులను ప్రభుత్వం గుర్తించాలి

### -కార్మిక సంఘం సభ్యత్వ నమోదులో
### -సీఐటీయూ జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య

**నమస్తే భారత్ :-**మరిపెడ కార్మికుల శ్రమతో ఏర్పడిన సంక్షేమ నిధులను నిజమైన భవన నిర్మాణ కార్మికులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నకిలీ కార్మికుల పేర్లతో లేబర్ కార్డులు పొందుతున్న వారిని గుర్తించి అరికట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం) జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికులు మరియు ఇతర అసంఘటిత రంగ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సమాజ అభివృద్ధికి కీలకమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల నుంచి వసూలు చేస్తున్న సంక్షేమ నిధులను ఇతర రంగాలకు మళ్లించడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. కార్మిక శాఖకు చెందిన నిధులను పూర్తిగా కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే పోరాటాల్లో ప్రతి కార్మికుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రమాదాలు, ఉపాధి అభద్రత, కనీస వేతనాల అమలు లేకపోవడం, ఆరోగ్యసదుపాయాల కొరత, సామాజిక భద్రత లేకపోవడం



వంటి అనేక సమస్యలతోసతమతమవుతున్నారని పేర్కొన్నారు. పని చేసే సమయంలో ప్రమాదాలకు గురైన కార్మికులకు తగిన నష్టపరిహారం అందడం లేదని, వారి పిల్లల విద్య, కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల మంజూరు, పెన్షన్ సదుపాయం, ప్రసూతి సహాయం, ప్రమాద బీమా, విద్యా సహాయం, గృహ నిర్మాణ సబ్సిడీ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. అలాగే అసంఘటిత రంగ కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) గ్రామ అధ్యక్షుడు జినక జామూర్తి, కార్యదర్శి జినక సైదులు, కార్మికులు నందిపాటి సామెలు, జిన్న పవన్, పోలె పొంగు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో మనీ కూపన్ల మాయాజాలం

చెన్నై, : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కురుక్షేత్రంలో 'మేనిఫెస్టో'ల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ విడుదల చేసిన డీఎంకే మేనిఫెస్టో, ప్రత్యర్థుల ఎత్తుగడలకు ఏమాత్రం తలొగ్గకుండా తన ద్రవిడ మోడల్ నమ్మకాన్నే ప్రతిఫలించింది. అన్నాడీఎంకే ఉచితాల వర్షం కురిపించినా, విజయ్ తన టీవీకే ద్వారా కొత్త ఆశలు రేపినా.. స్టాలిన్ మాత్రం తనదైన శైలిలో, అదనపు ఆకర్షణల కంటే ఆచరణాత్మక పాలనకే మొగ్గు చూపారుడీఎంకే మేనిఫెస్టోను సూపర్ స్టార్ గా అభివర్ణించిన స్టాలిన్, ప్రత్యర్థుల ఉచితాలకు దీటుగా తనదైన శైలిలో ఇల్లత్తరసి అనే పథకాన్ని ప్రకటించారు ఆదాయ పన్ను పరిధిలోకి రాని గృహిణులకు ఏకంగా రూ. 8,000 విలువైన కూపన్ అందజేస్తామని, దీనితో వారికి నచ్చిన వాషింగ్ మెషీన్, టీవీ లేదా ఫ్రిజ్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని వెల్లడించారు. అలాగే కలైంజ్ఞర్ మహిళా హక్కు పథకం కింద ఇస్తున్న నగదును ?1,000 నుండి 2,000కు పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రత్యర్థి పార్టీలు తన పాత పథకాలనే ప్రాతిపదికగా తీసుకుని పోటీ పడుతుండటంతో, తాను పెద్దగా పంథా మార్చుకోవాల్సిన అవసరం లేదని స్టాలిన్ బలంగా నమ్ముతున్నారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తన మేనిఫెస్టోలో ఉచిత రిఫ్రిజిరేటర్లు, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం వంటి భారీ హామీలు గుప్పించారు. అయితే, స్టాలిన్ దీనికి భిన్నంగా ఎంపిక చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకే వదిలేశారు. ప్రభుత్వం నేరుగా వస్తువులు ఇచ్చే కంటే, ప్రజలే తమకు నచ్చిన వస్తువును కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించడం ద్వారా అవినీతికి తావులేకుండా చేయవచ్చని స్టాలిన్ భావిస్తున్నారు. అన్నాడీఎంకే ఉచితాల హోరును చూసి ఆయన ఏమాత్రం ఆందోళన చెందకుండా, తన పాత పథకాలనే స్కేల్-అప్ చేయడం ఆయన ధీమాకు నిదర్శనం.సినీ నటుడు విజయ్ తన తమిళగ వెట్రి కళగం మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి , డ్రగ్-ఫ్రీ స్టేట్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. కొత్త ఓటర్లు, యువతను ఆకట్టుకోవడమే లక్ష్యంగా విజయ్ అడుగులు వేస్తుంటే, స్టాలిన్ మాత్రం నాన్ ముదల్వన్ పథకం ద్వారా ఇప్పటికే 5 లక్షల మంది యువతకు శిక్షణ, నెలకు 1,500 స్టైపెండ్ ఇస్తున్నామని గుర్తు చేస్తున్నారు. కొత్త పార్టీల రాకతో ఓట్లు చీలిపోయినా, తన డెలివరీ సిస్టమ్ ( బలంగా ఉ ఒడటంతో విజయం తనదేనని స్టాలిన్ ఫిక్స్ అయ్యారు. తమిళనాడు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశామని, ప్రజల మద్దతుతో ఏడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని స్టాలిన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యర్థులు తనను అనుకరిస్తున్నారే తప్ప కొత్తగా ఏమీ చేయడం లేదన్నది ఆయన విశ్లేషణ. ఏప్రిల్ 23న జరగనున్న పోలింగ్‌లో ఈ మేనిఫెస్టోల యుద్ధం ఎవరిని సింహాసనంపై కూర్చోబెడుతుందో చూడాలి.

## తాండాల ప్రజల ఆరోగ్య సమస్యలపై శంభీపూర్ కృష్ణఆందోళన

### - అనారోగ్య బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నేత - అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా - వాయు కాలుష్యం, కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు
### - మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి





**దుండిగల్, జూన్ 12 ( నమస్తే భారత్ ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ పరిధిలో గాగిల్లాపూర్ తాండా, దుండిగల్ తాండాలకు చెందిన అనారోగ్య బాధితులను బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ శుక్రవారం పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్‌తో కలిసి బాధితుల నివాసాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గాగిల్లాపూర్ తాండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జగన్ నాయక్ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, దుండిగల్ తాండాకు చెందిన కాట్రోత్ లక్ష్మణ్ నాయక్ కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన శంభీపూర్ కృష్ణ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే విషయంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న లక్ష్మిబాయి, ఫకీరా రాజు నివాసాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాండా ప్రజలు తమ సమస్యలను శంభీపూర్ కృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వాయు కాలుష్యం, కలుషిత తాగునీటి కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తాండా ప్రాంతాల్లో స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు అమర్‌సింగ్ నాయక్, వెంకటేష్ నాయక్, ప్రవీణ్



నాయక్, హనుమంతు, నర్సింగ్ నాయక్, కుమార్ నాయక్, రాజు నాయక్, వాసు నాయక్, పటేల్ రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన మహిళ దారుణ హత్య

### అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

చిత్తూరు: పెద్దపంజాని మండల కేంద్రానికి చెందిన చంద్రమ్మ(35) అనే మహిళ దారుణ హత్యకు గురైంది. చంద్రమ్మ రెండు రోజుల నుంచి కనిపించడం లేదని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి మహిళ కోసం గాలించగా.. పలమనేరు రూరల్ మండలం జగమర్ల అటవీ ప్రాంతంలో చంద్రమ్మ మృతదేహం లభ్యమైంది. నగదు లావాదేవీలు కారణంగా ఈ హత్య జరిగినట్లు బంధువులు అనుమానిస్తున్నారు. ఈ కేసులో అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గత కొన్నే ళ్లుగా భర్తకు దూరంగా ఉ ఒటోంది చంద్రమ్మ. పెద్దపంజానిలో టైలరింగ్ పని చేస్తూ చిట్టిల వ్యాపార లావాదేవీలు కొనసాగించేది. చంద్రమ్మ కనబడడం లేదని ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణలో ఆమె హత్య విషయం వెలుగులోకి వచ్చింది. చంద్రమ్మ హత్య స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

# నక్సలిజం ముగిసిన అధ్యాయమేనా?



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నక్సల్స్ రహిత భారతదేశం గడువుతో ముగుస్తుంది. కేంద్ర ప్రభుత్వం నక్సల్స్‌కు పెట్టిన డెడ్‌లైన్ మరో రెండు రోజులే మిగిలి ఉన్నది. ఆరు దశాబ్దాల క్రితం ఆరంభమై 22 రాష్ట్రాలకు విస్తరించి రోజూ ఎక్కడో చోట ఉద్యమ ఆనవాళ్లు ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా నక్సల్బరీ సమీపంలోని బెంగాయిజోట్ గ్రామంలో 1967లో 25 మేన జరిగిన భూఉద్యమ పోరాటంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో తొమ్మిది మంది కార్మికులు, ఇద్దరు పిల్లలు మరణించడంతో నక్సలిజం మొదలైంది. అలా భూపోరాటం, సగటు మనిషికి కూడు, గూడు, గుడ్డ, గుప్పెడు న్యాయం నినాదంతో జనంలోకి వెళ్లింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థ 1975 వరకు వేళ్లూనుకునే ఉన్నది. దొరలు, భూస్వాములు పటేల్, పట్వారీ వ్యవస్థల దోపిడీ విధానాల వల్ల ప్రజలు ఆర్థిక, మానసిక, శారీరక అసమానతలకు గురవుతున్న రోజులవి. అదే సమయంలో 1967లో పశ్చిమ బెంగాల్‌లో చారు మజుందార్, కానూ సన్యాల్ సీపీఎం నుంచి విడిపోయి నక్సల్‌బరి నుంచి ఉద్యమం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో సీపీఎం నాయకులు దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, కొల్లా వెంకటయ్య తదితరులు నక్సలైట్ ఉద్యమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తరింపజేశారు. 1969లో జరిగిన శ్రీకాకుళం గిరిజన రైతాంగ ఉద్యమం తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపింది. 1969లో జరిగిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తి సమర్థించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపింది.

తెలంగాణ ఉద్యమంలో చెన్నారెడ్డి నాయకత్వ వైఫల్యంతో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్న తెలంగాణ యువత విప్లవోద్యమాలవైపు ఆకర్షితమైంది. 1969–70 నుంచే తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో కొండపల్లి సీతారామయ్య, కేజీ సత్యమూర్తి, డాక్టర్ కొల్లూరి చిరంజీవి, ముప్పాల లక్ష్మణరావు (గణపతి) సీపీఐ–ఎంఎల్ పార్టీ ద్వారా రిక్రూట్‌మెంట్ ప్రారంభిచారు, తెలంగాణలో విద్యార్థులు అధిక సంఖ్యలో నక్సలైట్లుగా మారడానికి వరవరరావు, గద్దర్‌తోపాటు విప్లవ రచయితల సంఘం ప్రచురణలు, గేయాలు, విప్లవ సాహిత్యం, సాంస్కృతిక ప్రదర్శనలు యువతను ప్రేరేపించాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జార్జిరెడ్డి హత్యానంతరం 1973–74లో విద్యార్థులు పీడీఎస్‌యూ పేరుతో సంఘటితమై ఉద్యమాలు రూపొందించారు. కొండపల్లి సీతారామయ్య, మల్లోజుల కోటేశ్వరరావు, నల్లా ఆదిరెడ్డి, శనిగరం వెంకటేశ్వర్లు (సాహూ), సూరపరెడ్డి జనార్దన్, నారదాసు లక్ష్మణరావు, అల్లం నారాయణ, అల్లం వీరయ్య, బీ విజయకుమార్ తదితరులు 1974 అక్టోబర్ 13న రాడికల్ విద్యార్థి విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ పేరును ప్రజాకవి శ్రీశ్రీ ఖరారు చేశారు.

దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో రాడికల్ విద్యార్థి సంఘాల ద్వారానే విప్లవ ఉద్యమాల పోరు జరిగింది. 1975 జూన్ 25 నుంచి 1977 మార్చి 21 వరకు ఇందిరాగాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించింది. ఆ కాలంలో వందలాది మంది యువకులను పోలీసులు కాల్చి చంపారు, వేలాదిమంది యువకులు జైళ్ల పాలయ్యారు. వరంగల్ ఆర్ఈసీ కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఆర్ఎస్‌యూ నాయకుడు సూరపనేని జనార్దన్, ఎల్బీ కాలేజీ విద్యార్థి లంక మురళీమోహన్‌రెడ్డిని 1975 జూలైలో సిద్దిపేట సమీపంలోని గిరాయిపల్లి గుట్టల్లో చెట్లకు కట్టేసి కాల్చి చంపారు. దేశంలోని ఆయా రాష్ట్రాలలో పేరు మోసిన ఉద్యమకారులను ఎంతోమందిని కాల్చి చంపారు. 1977 మార్చిలో ఎమర్జెన్సీ ఎత్తివేశాక అనేక ఘటనలు వెలుగు చూశాయి. 1978–79 ప్రాంతంలో మళ్లీ విప్లవకారులు పెద్ద ఎత్తున ఒక్కటయ్యారు. సభలు, సమావేశాలు, సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తూ ఉద్యమాలకు మళ్లీ ఊపిరి పోశారు. స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి 33 ఏండ్లయినా వ్యవస్థలో ఏమాత్రం మార్పు రాలేదు. ఏ పేదవాడి కోసమైతే ఉద్యమాలు పుట్టాయో ఆ ఉద్యమాల ఆశలు, ఆశయాలు రవ్వంత కూడా నెరవేరలేదన్న ఉక్రోషంతో యువత మళ్లీ కదం తొక్కింది. జమీందారులు, జాగిర్దారులు, దేశ్‌ముఖ్‌లు, దొరలు, భూస్వాముల పీడ విరుగుడు కాలేదు. ప్రభుత్వం, పాలకులు, అధికార యంత్రాంగం వారికి పెంపుడు అనుకూలంగా మారటంతో ఉద్యమాలు పెల్లుబుకాయి. నక్సలైట్లు 1978లో 'గ్రామాలకు తరలండి' పేరుతో ప్రజల దీనస్థితిని తెలుసుకున్నారు.

1978 డిసెంబర్ 8న నిర్వహించిన జగిత్యాల జైత్రయాత్ర తర్వాత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉద్యమ పోరాటం మరింత పటిష్టమైంది. ఈ సభ తర్వాత కొండపల్లి సీతారామయ్య తన సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ(సీవోసీ)ని 1980 ఏప్రిల్ 22న పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యూజీ)గా మార్చారు. 1981 ఏప్రిల్ 20న పీపుల్స్‌వార్ ఇంద్రవెల్లి గిరిజన మహాసభలు తెలంగాణలో ప్రకంపన సృష్టించాయి. పోలీస్ కాల్పుల్లో దాదాపు 18 మంది మరణించగా వందలాదిమంది క్షతగాత్రులయ్యారు. 1983లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తమ ఎన్నికల ప్రచారంలో నక్సలైట్లే దేశభక్తులని ప్రకటించారు. తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టారు. నక్సలైట్లు రాష్ట్రవ్యాప్తంగా తమ ఉద్యమాన్ని విస్తరిస్తూ మద్యపాన నిషేధం అమలు డిమాండ్ తీవ్రతరం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ మద్యపానం నిషేధాన్ని అమలు చేశారు. నక్సలైట్లు తమ డిమాండ్ల సాధన కోసం రాజకీయ నాయకులు, అధికారులు సిబ్బందిని కిడ్నాప్ చేశారు. పోలీసులు, నక్సలైట్లకు మధ్య పోరు తీవ్రమైంది. నక్సలిజాన్ని అణచివేసే క్రమంలో పోలీసులు నక్సల్స్ సానుభూతిపరులపై కేసులు పెడుతూ దాడులు చేస్తూ ఎన్‌కౌంటర్లకు పాల్పడ్డారు. 1989లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నక్సలైట్లపై నిషేధం ఎత్తివేస్తున్నట్టు ప్రకటించారు. ఆ పరిస్థితిని నక్సలైట్లు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. యువత పెద్దసంఖ్యలో నక్సలైట్లలో కలిసిపోయారు. ఎంతోమంది మహిళలు సైతం ఉద్యమంలో చేరారు. ఉత్తర తెలంగాణలో నక్సలైట్ల ఒత్తిడితో కొందరు భూస్వాములు, దొరలు తమ భూములను పేదలకు పంచారు. చాలామంది దొరలు, భూస్వాములు, బడా రాజకీయ నాయకులు గ్రామాలను వదిలి పట్టణాల్లో తలదాచుకున్నారు. చాలామంది నక్సలిజంలో చేరి తమ స్వార్థ ప్రయోజనాలు వ్యక్తిగత కక్షలు తీర్చుకునేందుకు పనులు చక్కబెట్టుకునేందుకు బెదిరింపులకు దోపిడీ దొంగతనాలు కూడా పాల్పడ్డారు. వారిని కట్టడి చేసేందుకు నక్సలైట్లు కొందరిపై హింసాత్మక చర్యలకు దిగారు. సీపీఐ (ఎంఎల్), పీడబ్ల్యూజీ, మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీఐ) తదితర ఉద్యమ పార్టీలన్నీ ఏకమై 2004 సెప్టెంబర్ 21న సీపీఐ మావోయిస్టు పార్టీగా అవతరించాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 2005లో నక్సలైట్లతో శాంతి చర్చలకు పిలుపునిచ్చారు, చర్చలు విఫలమయ్యాయి. నక్సలైట్లపై ప్రభుత్వం మళ్లీ నిషేధం అమలు చేస్తూ క్రమంగా నక్సలైట్లపై తీవ్ర ఒత్తిడి పెంచింది.

2006 నుంచి 2014 వరకు మలిదశ తెలంగాణ ఉద్యమం తీవ్రతరమైంది. కేసీఆర్ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి నక్సలైట్లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను ప్రేరేపించి ఉద్యమానికి సన్నద్ధం చేశారు. అప్పటికే పోలీసు బలగాలు నక్సలైట్లపై అన్ని రకాలుగా అణిచివేత ధోరణితో ఎన్‌కౌంటర్లను తీవ్రతరం చేశారు. నక్సలిజంలోకి రిక్రూట్‌మెంట్ పూర్తిగా ఆగిపోయింది. దళ నాయకులు, కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వదిలి ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు వెళ్లారు.

నక్సలిజాన్ని పూర్తిగా రూపుమాపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఏర్పాటు చేసి 50 వేల మంది సైనికులను రంగంలోకి దింపింది. అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్ల సాంకేతిక నైపుణ్యంతో చర్యలు చేపట్టింది. రెండేండ్లుగా నక్సల్స్‌కు, పోలీసు బలగాలకు భీకరపోరు జరుగుతూనే ఉన్నది.

నిరుడు మే 21న జరిగిన పోలీస్ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతోపాటు 21 మంది కీలక నేతలు హతమయ్యారు, అక్టోబర్ 6న మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తోపాటు పలువురు కీలక నేతలు లొంగిపోయారు, 2017 నుంచి ఇప్పటివరకు దాదాపు పదివేలకు పైగా నక్సలైట్లు లొంగిపోగా వేల మంది హతులయ్యారు. వరకు నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం తీసుకున్న భీష్మ శపథానికి మరో మూడు రోజులే గడువున్నది. ఆది నుంచి నక్సలిజంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి లొంగుబాటుతో పూర్తిగా నక్సలిజం తుడిచి పెట్టినట్టు అవుతుందని కేంద్రం భావిస్తున్నది. ఆయన భారతదేశంలో ఉన్నారా? విదేశాల్లో ఉన్నారా? అన్నది పోలీసులు విచారణ చేస్తున్నారు. త్వరలోనే ఆయనను లొంగిపోయాలా చేయాలన్నది పోలీసుల ప్రయత్నంగా కనిపిస్తున్నది. ఈ మూడు రోజుల్లో నక్సల్స్‌ను పూర్తిగా నిర్మూలించినట్టు కేంద్ర ప్రకటిస్తుందో లేదో వేచి చూడాలి.

# జగిత్యాల జిల్లాలో భారీ వర్షం

## గోడ కూలి డిజైర్ కారు ధ్వంసం

జగిత్యాల: తెలంగాణ వ్యాప్తంగా అకాల వర్షాలు కురిసాయి. ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి చాలా చోట్ల తీవ్ర పంట నష్టం వాటిల్లింది. కోతకు వచ్చిన పంట నేలరాలడంతో లబోదిబోమంటున్నారు రైతులు. ఉదయం కురిసిన వర్షం కారణంగా జగిత్యాల జిల్లాలో గోడ కూలి కారు పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. జగిత్యాల జిల్లా కోరుట్లలో వర్షం కారణంగా గోడ కూలి రాజేష్ అనే వ్యక్తికి చెందిన డిజైర్ కారు ధ్వంసం అయ్యింది. కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెంది న రాజేష్ ఇంటి పక్కన ఖాళీ స్థలంలో తన కారు పార్క్ చేశాడు. ఉదయం కురిసిన వర్షానికి ఇంటి రెండో అంతస్తుకు సంబంధించిన ప్రహారీ గోడ కూలి కారు మీద పడింది. రెండో అంతస్తు నుంచి గోడ కూలి పడటంతో కారు పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఇష్టపడి కొన్న కారు పూర్తిగా ధ్వంసం అవ్వడంతో లబోదిబోమంటున్నాడు బాధితుడు.

# మహాలక్ష్మి ఆలకించు ఉచిత జర్నీ

## బస్సులు సరిపోక అవస్థలు



కొడిమ్యాల: మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకంతో బస్సుల్లో రద్దీ పెరిగి ప్రయాణికులతో పాటు డ్రైవర్లు, కండక్టర్లు సైతం తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా నిత్యం ప్రయాణం చేసే ఉద్యోగులు, విద్యార్థులు, పలు పనుల నిమిత్తం వెళ్ళే ప్రయాణికులు బస్ జర్నీ అంటేనే జంకుతున్నారు. ఈ ఉచిత ప్రయాణంతో ముఖ్యంగా పుణ్యక్షేత్రాలకు, షాపింగులు ఇతరత్రా కారణాలతో వెళ్ళే ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. బస్సుల్లో సీట్ల కోసంతో పాటు నిలబడడంకోసం ఒకరికొకరు గొడవలు పడుతున్న సంఘటనలు పలుచోట్ల సంతరించుకుంటున్నాయి. సోషల్ మీడియా ముఖంగా ఇలాంటి సంఘటనలను సంబంధిత డిపో అధికారుల నుండి మొదలు రాష్ట్రస్థాయి ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుపోతున్నా కూడా వారు నిమ్మకు నీరెత్తినట్లుగా.. ఉచిత జర్నీ విషయంలో తగ్గేదేలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా ఆయా రూట్లలో క్రమేణా బస్సుల సంఖ్యను పెంచాలని లేదా మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ పథకంకు ప్రత్యేక బస్సులను నడపాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రయాణికులు కోరుతున్నారు.

# జిల్లా లో 20% ప్రమాదాల మరణాలను తగ్గించడమే లక్ష్యం

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, : జిల్లాలో గణనీయంగా ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం నూతన విధానాలతో ప్రజలలోకి వెళ్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తుంది. అందులో భాగంగానే ఆదిలాబాద్ పట్టణం నుండి మహారాష్ట్ర- మాండ్వి (కిన్వట్) కి వెళ్లే రహదారిపై రాంపూర్ రోడ్డు ప్రారంభం నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు 40 సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే తాంసి మండలం పొన్నారి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు లను ప్రారంభించడం జరిగింది. ఆదిలాబాద్ నుండి మహారాష్ట్రకు వెళ్లే ప్రధాన రహదారులలో ఒకటైన ఈ జాతీయ రహదారి పై సూచిక బోర్డులను ఏర్పాటు చేసి గణనీయంగా ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు వ్యవస్థ కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే కల్వట్ల వద్ద, క్రాసింగ్ వద్ద, బ్రిడ్జిల వద్ద, గ్రామాల వద్ద మరియు ప్రమాదకర మూల మలుపుల వద్ద వాహనదారులకు అర్థమయ్యేలా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.

# కేయూ హాస్టల్‌లో ఎలుకల బెడద..!

## 14 మంది కరిచినా పట్టించుకోని అధికారులు..?

హనుమకొండ: హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ హాస్టల్‌లో ఎలుకల బెడద కలకలం సృష్టిస్తుంది. కేయూలోని సమ్మక్క సారక్క హాస్టల్‌లో 14 మంది విద్యార్థులను ఎలుకలు కరిచాయి. మరోవైపు మందుల కోసం యూనివర్సిటీ హెల్త్ సెంటర్‌కు వెళ్తే మందులు లేవని వెనక్కి పంపించేస్తున్నారు. దీంతో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి దుస్థితి ఏర్పడింది. యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యంపపై వర్సిటీ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలుకల బెడదపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. హాస్టల్‌లో ఉండాలంటేనే భయంతో వణికిపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రత్యేక సభలు

- పకడ్బందీగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఏప్రిల్ 2వ తేదీన గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణపై జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ, వార్డులో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభలు నిర్వహిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమాలకు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రాలు సిద్ధం చేసి పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో అభివృద్ధి అవసరాలు గుర్తించి, సమస్యలను చర్చించి పరిష్కారాలపై నిర్ణయాలు తీసుకోవాలని, ఇప్పటివరకు చేపట్టిన పనులు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వివరాలను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సభలకు సర్పంచ్, చైర్‌పర్సన్, వార్డు సభ్యులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, యువత, లబ్ధిదారులు పాల్గొనేలా చూడాలని తెలిపారు. అలాగే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు పాఠశాలలు, పంచాయతీ భవనాలు లేదా అనుకూల వేదికలలో సభలు నిర్వహించాలని ఆదేశించారు. మైక్, స్పీకర్లు, ప్రొజెక్టర్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, పెన్షన్లు, కళ్యాణలక్ష్మి వంటి పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయాలని, లబ్ధిదారుల అనుభవాలను కూడా పంచుకోవాలని అన్నారు. అలాగే త్వరలో అమలు చేయనున్న అల్పాహార పథకం, కుటుంబ జీవిత భీమా, మధ్యాహ్న భోజన విస్తరణ, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు, సేంద్రీయ వ్యవసాయం వంటిఅంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం చూపుతున్న అధికారులను కలెక్టర్ అభినందించారు. త్వరలో మెగా గృహప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా వైద్యాధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

### రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఏ సామాజిక వర్గానికి దక్కేనో..?

రేవల్లి: రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి వర్గ రాజకీయాలను ఒంటపట్టించుకొని, పార్టీ మనుగడ గాలికి వదలడంతో వర్గాల కుమ్ములాటలు 3 పూలు 6 కాయలుగా విరాజిల్లుతుంది. కాగా పార్టీ సాధారణ కార్యకర్త దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ప్రస్తుత మండల నాయకత్వం గత కొన్నినెలల క్రితమే రద్దవ్వగా, నూతన కమిటీలను ఎన్నుకునేందుకు కసరత్తును ప్రారంభించింది. పార్టీ నాయకత్వం, మండలంలోని ఆయా గ్రామాలలో అన్ని కులాలు, మతాలను సమానంగా గౌరవిస్తూ ముందుకు తీసుకెళ్లే నాయకత్వం ఏర్పడితేనే పార్టీ మళ్లీ పటిష్టంగా నిలబడే అవకాశం ఉంది. విభజన రాజకీయాలు పార్టీని మరింత బలహీనపరిచే ప్రమాదం ఉందని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. గత స్థానిక ఎన్నికలలో మండలంలోని 9 గ్రామపంచాయతీలకు గాను అందులో ఎస్సీలు ఇద్దరు, నలుగురు బీసీలు, ఒకరు ఎస్టీ.. కాంగ్రెస్ పార్టీ తరఫున ఏడుగురు సర్పంచులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక ఓసీలు మరియు జనరల్ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యానికి అవకాశమే రాలేదు. ఇక పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఉండదా? అంటూ ఈ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

# ఏటీఎం నగదు డ్రా చేస్తున్నారా?

## నేటి నుంచి ఈ మార్పులు తెలుసుకోండి



హైదరాబాద్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా 2026–27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ నిబంధనల్లో పలు కీలక మార్పులు అమల్లోకి రాబోతున్నాయి. నగదు వినియోగాన్ని తగ్గించి, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే లక్ష్యంతో హెచ్‌డీఎఫ్‌సీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వంటి ప్రధాన బ్యాంకులు ఏటీఎం విత్‌డ్రా పరిమితులు, సేవా రుసుములను సవరించాయి.

ఉచిత పరిధిలోకి యూపీఐ విత్‌డ్రాలు: ఇప్పటివరకు ఏటీఎంలలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపీఐ ద్వారా నగదు తీసుకునే సదుపాయంపై ప్రత్యేక ఛార్జీలు ఉండేవి కావు. అయితే ఏప్రిల్ 1 నుంచి ఈ విధానంలో మార్పు రానుంది. యూపీఐ ఆధారిత నగదు ఉపసంహరణలను కూడా నెలవారీ ఉచిత ఏటీఎం లావాదేవీల కోటాలోనే చేర్చనున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ వంటి బ్యాంకులు ప్రకటించాయి. ఖాతాదారులు తమకు నిర్దేశించిన ఉచిత పరిమితిని దాటితే, యూపీఐ ద్వారా చేసే ప్రతి విత్‌డ్రాపై రూ. 23తో పాటు అదనపు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా మెట్రో నగరాల్లో ఇతర బ్యాంక్ ఏటీఎంలలో 3, నాన్–మెట్రో నగరాల్లో 5 ఉచిత లావాదేవీలకు అవకాశం ఉన్న విషయం తెలిసిందే.

పీఎన్‌బీ విత్‌డ్రా లిమిట్‌లో భారీ కోత: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ డెబిట్ కార్డులపై రోజువారీ నగదు విత్‌డ్రా పరిమితిని భారీగా తగ్గించింది. ప్లాటినం, గోల్డ్, బిజినెస్ కార్డుల పరిమితిని రూ. 1,00,000 నుంచి రూ. 50,000కు తగ్గించారు. అదేవిధంగా, సెలెక్ట్, సిగ్నేచర్ కార్డుల పరిమితిని రూ. 1,50,000 నుంచి రూ. 75,000కు కుదించారు. అంటే, దాదాపు 50 శాతం మేర పరిమితుల్లో కోత విధించారు. మరోవైపు బంధన్ బ్యాంక్ కూడా పరిమితి మించిన లావాదేవీలపై రూ. 10 చొప్పున వసూలు చేయనున్నట్లు తెలిపింది.

భద్రత పెంపు, డిజిటల్ ప్రోత్సాహం: ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు ఓటీపీతో పాటు పిన్ లేదా బయోమెట్రిక్ వంటి రెండంచెల భద్రతను తప్పనిసరి చేశారు. నగదుపై ఆధారపడటాన్ని తగ్గించడం, బ్యాంకుల నిర్వహణ వ్యయాలను నియంత్రించడమే ఈ మార్పుల ముఖ్య ఉద్దేశమని బ్యాంకింగ్ వర్గాలు వివరిస్తున్నాయి. వినియోగదారులు మారిన నిబంధనలను గమనించి, అనవసర ఛార్జీల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నాయి.

# ఏథర్ రిజ్టా విక్రయాల్లో దూకుడు...!



భారతదేశపు ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఒక ప్రధాన మైలురాయిని సాధించింది. కంపెనీ మొత్తం అమ్మకాలు 600,000 యూనిట్లను అధిగమించాయి. ప్రభుత్వ డేటా ప్లాట్‌ఫామ్ అయిన వాహన్ పోర్టల్ ప్రకారం..ఏథర్ ఇప్పటివరకు మొత్తం 604,997 యూనిట్లను విక్రయించింది. దీనితో ఈ కంపెనీ భారతదేశపు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో అగ్ర మూడు కంపెనీలలో ఒకటిగా నిలిచింది. 2018లో మొదలైన ఏథర్ ప్రయాణం, 2022లో వృద్ధి వేగవంతమైంది. ఆ సంవత్సరంలో 51,811 యూనిట్లు అమ్ముడయ్యాయి. తదనంతరం 2023లో మొత్తం అమ్మకాలు 1.26 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. 2025 నాటికీ 201,129 యూనిట్లను విక్రయించి, 2026లో ప్రారంభం నుండి ఏప్రిల్ 22 మధ్య, ఏథర్ 99,159 యూనిట్లను విక్రయించి, బలమైన డిమాండ్‌ను ప్రదర్శించింది.

ఏథర్ అత్యధికంగా అమ్ముడయ్యే స్కూటర్ ఏథర్ రిజ్టా. కంపెనీ మొత్తం అమ్మకాలలో ఇది ఒక్కటే సుమారు 70-75% వాటాను కలిగి ఉంది. కంపెనీ టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్ వంటి మోడళ్లతో పోటీ పడటానికి ప్రత్యేకంగా రిజ్టాను ప్రారంభించింది. దీని అతిపెద్ద ప్రత్యేకత దాని బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (డీఋఋ) మోడల్. ఇది వినియోగదారులకు తక్కువ ధరను అందిస్తుంది. దీని ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ.1.16 లక్షలు కాగా, డీఋఋ మోడల్‌తో దీని ధర సుమారు రూ.76,000కు తగ్గుతుంది. ఏథర్ ఎనర్జీ ఇప్పుడు తన తయారీ సామర్థ్యాన్ని వేగంగా విస్తరించడానికి కృషి చేస్తోంది. కంపెనీ తన వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 420,000 యూనిట్ల నుండి 1420,000 యూనిట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీకి హోసూర్‌లో రెండు ప్లాంట్లు ఉన్నాయి. అదనంగా, ఛత్రపతి సంభాజీనగర్‌లో మూడవ ప్లాంట్ నిర్మిస్తోంది. దీని మొదటి దశ 2026 ద్వితీయార్థంలో ప్రారంభమవుతుందని అంచనా! వేగంగా విస్తరిస్తున్న నెట్‌వర్క్ ఏథర్ దేశవ్యాప్తంగా తన సేవా కేంద్రాలను వేగంగా విస్తరిస్తోంది. కంపెనీకి ఇప్పుడు 700కు పైగా టచ్‌పాయింట్లు ఉన్నాయి. కేవలం 2026లోనే, కంపెనీ తన నెట్‌వర్క్‌ను 277 నుండి దాదాపు 500 టచ్‌పాయింట్లకు విస్తరించింది. రాబోయే సంవత్సరాల్లో ఏథర్ భారతదేశం అంతటా తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి సిద్ధంగా ఉందని ఇది స్పష్టంగా సూచిస్తుంది.

# వృద్ధిరేటుకు గల్ఫ్ దెబ్బ...!



దేశ జీడీపీ ఈసారి తగ్గొచ్చు
శ్రీ 6.3 శాతానికే పరిమితమంటున్న ఏడీబీ

సమర్‌కండ్ (ఉజ్బెకిస్థాన్)/న్యూఢిల్లీ : అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం.. భారత జీడీపీ వృద్ధికి అడ్డుపడుతున్నది. ఇప్పటికే ఈ మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వల్ల దేశంలో ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆర్థిక వృద్ధికి సైతం ఇబ్బందులు తప్పవన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే భారత జీడీపీ అంచనాలకు తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) కోతలు పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) 6.3 శాతానికే పరిమితం కావచ్చని ఏడీబీ వార్షిక సమావేశం సందర్భంగా దాని ప్రధాన ఆర్థికవేత్త ఆల్బర్ట్ పార్క్ మంగళవారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అన్నారు. గత నెలలో 6.9 శాతంగా ఉండొచ్చనగా.. ఇప్పుడు అందులో 0.6 శాతం తగ్గించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం (2027-28) 7.3 శాతం జీడీపీ నమోదు కావచ్చని ఏప్రిల్‌లో ఏడీబీ చెప్పింది. అయితే తాజా అంచనాలతో ఇది కూడా తగ్గిపోయే అవకాశాలే కనిపిస్తున్నాయి. దేశీయంగా ఉండే బలమైన డిమాండ్‌ను పెరుగుతున్న ద్రవ్యోల్బణం దెబ్బతీస్తుండటమే.. వృద్ధి అంచనాల తగ్గుదలకు కారణమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మొదలైంది. అంతకుముందు బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర 70 డాలర్లే. కానీ ఇప్పుడు 40 డాలర్ల మేర పెరిగింది. ప్రస్తుతం 110 డాలర్ల వద్ద కదలాడుతున్నది. అమెరికా క్రూడ్ బెంచ్‌మార్క్ సైతం బ్యారెల్ 100 డాలర్లకుపైగా సూచిస్తున్నది. దీంతో మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు కొనసాగితే.. ముడి చమురు రేట్లు మరింతగా విజృంభించడం ఖాయమే. ఇక పెరుగుతున్న ముడి చమురు ధరలు.. అనుబంధ రంగాలనూ దెబ్బతీస్తున్నాయి. యుద్ధం మొదలై 2 నెలలు దాటిపోవడంతో ఇప్పటికే రిటైల్ మార్కెట్లో ఆయా ఉత్పత్తుల ధరల్ని కంపెనీలు పెంచేశాయి. వివిధ రకాల సబ్బులు, రంగులు, ఎరువుల రేట్లు ప్రత్యక్షంగా.. మిగతా వాటి ధరలు పరోక్షంగా పెరుగడంతో వినియోగదారులపై ఆ భారం పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో మెజారిటీ వాటా సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ తదితర గల్ఫ్ దేశాలదే. రష్యా నుంచి కూడా పెద్ద ఎత్తునే కొంటుండగా.. అమెరికా ఆంక్షలు అందుకు అడ్డుతగులుతున్నాయి.

ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం.. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి వచ్చే ముడి చమురుకు బ్రేకులు వేసింది. అమెరికాకు అండగా నిలుస్తున్నాయని పొరుగు దేశాలపై ఇరాన్ గురి పెడుతున్నది. యూఏఈ, బహ్రెయిన్, కువైట్, ఖతార్ దేశాల్లోని చమురు, గ్యాస్ ఉత్పాదక కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నది.


# 100 జీసీసీల ఏర్పాటు లక్ష్యం...!



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ : రాష్ట్రంలో ఈ ఏడాది 100 జీసీసీ(గ్లోబల్ కెపబిలిటీ సెంటర్)ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటి ద్వారా లక్ష మంది ఐటీ నిపుణులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం రసాయనాల తయారీలో ప్రపంచంలోని అతిపెద్ద సంస్థల్లో ఒకటైన 'బాడిస్చ్ అనిలిన్ ఉండ్ సోడా ఫ్యాబ్రిక్ (బీఏఎస్ఎఫ్)' హైదరాబాద్‌లో రెండు జీసీసీల ఏర్పాటు చేసేందుకు ముందుకురాగా.. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి అంగీకార పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ కేవలం కార్యాలయాల కేంద్రంగా మాత్రమే కాకుండా.. ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ రంగాల్లో ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కృత్రిమ మేధస్సు ఆధారిత కేంద్రం ఐకామ్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, 200 ఎకరాల్లో ఏఐసిటీ, క్వాంటమ్ హబ్, జీవ విజ్ఞాన పరిశోధనా సంస్థ '1బయోల్యాబ్'లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. బీఏఎస్ఎఫ్‌తో కొత్తగా మూడు వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఐటీపీ ఏరో-ఇండియా' ప్లాంట్ భూమి పూజరంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్ (ఫేజ్-3)లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో-ఇండియా' ప్లాంట్‌కు మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ చేశారు. ఈ ప్లాంట్ 2027 నాటికి ప్రారంభం కానున్నట్టు మంత్రి తెలిపారు. ప్రిసిషన్ ఇంజినీరింగ్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లో కొత్తగా 350 మందికి ఉపాధి లభించనుంది. ఈ సంఖ్య రాబోయే రోజుల్లో 600కి పెరుగనున్నది.తెలంగాణ వార్తలుపరిశ్రమలకు ఇంజినీర్ల శిక్షణ బాధ్యతలురాష్ట్రంలో ఏటా చదువులు పూర్తి చేసుకుంటున్న 2 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టభద్రుల శిక్షణ ఇచ్చి ఉద్యోగాలకు ఈ మేరకు మంగళవారం పీఎస్ఆర్ టెక్ హబ్ సంస్థ పదేండ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. టెక్నాలజీ రంగంలో నిత్యం ఎదురయ్యే పెను సవాళ్లను అధిగమించి పదేండ్లలో రూ.120 కోట్ల సంస్థగా నిలదొక్కుకునేలా చేయడం పట్ల సంస్థ అధినేత శ్రీరంగారావును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# 25 నుంచి ఎస్బీఐలో ఉద్యోగుల సమ్మె




న్యూఢిల్లీ, : ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఉద్యోగులు సమ్మె బాటపట్టారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25 నుంచి 26 వరకు రెండు రోజుల పాటు మెరుపు సమ్మె చేస్తున్నట్టు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రకటించింది. పెన్షన్ ఫండ్ మేనేజర్ ఆప్షన్‌తోపాటు మరో 16 డిమాండ్లు నెరవేర్చడం లేదని యాజమాన్యంపై ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేశాయి.

# స్టార్ హెల్త్ 1,254 కోట్ల క్లెయిం సెటిల్‌మెంట్




హైదరాబాద్, : గడిచిన ఆర్థిక సంవత్సరంలో తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,254 కోట్ల విలువైన 1.8 లక్షల పాలసీలు క్లెయిం చేశామని స్టార్ హెల్త్ ఎండీ, సీఈవో ఆనంద్ రాయ్ తెలిపారు. అంతక్రితం ఏడాది చేసిన రూ.1,014 కోట్ల కంటే ఇది 24 శాతం అధికమని పేర్కొన్నారు. కంపెనీ మొత్తం వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 10 శాతంగా ఉండగా, వచ్చే మూడు నుంచి నాలుగేండ్లలో ఇది 12 శాతం నుంచి 15 శాతానికి పెరుగనున్నదని ఆశిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.24 వేల కోట్ల ప్రీమియం వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే సంస్థ 35 హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్లను విక్రయిస్తున్నది.

# ఈ ఆర్థిక సంవత్సరంలో 25,000 మంది ఫ్రెషర్ల నియామకం




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో 25,000 మంది ఫ్రెషర్లను నియమించుకోబోతున్నట్లు ప్రముఖ ఐటీ సేవల సంస్థ టీసీఎస్ ఎండీ, సీఈఓ కె.కృతివాసన్ వెల్లడించారు. గిరాకీ ఆధారంగా మరింత మందిని నియమించుకుంటామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో టీసీఎస్ 44,000 మంది ఫ్రెషర్లకు అవకాశం కల్పించింది. ప్రైవేటు రంగంలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థగా నిలిచింది. ఇతర కంపెనీల నుంచి ఉద్యోగులను నియమించుకునే విషయంలో కంపెనీ ఏమైనా మార్పులు చేసిందా? అని కృతివాసన్‌ను ప్రశ్నించగా.. సాధారణంగా ఒక ఫ్రెషర్‌కి శిక్షణ ఇచ్చి అతడు పూర్తి స్థాయి ఉద్యోగిగా మారడానికి 9 నెలల సమయం పడుతుందన్నారు. ఇతర కంపెనీ ఉద్యోగి అయితే వెంటనే అందుబాటులోకి వస్తారన్నారు. వ్యాపార అవసరాల ఆధారంగా నియామక వ్యూహాలు మారుతూ ఉంటాయని పేర్కొన్నారు. గడిచిన మూడేళ్లలో కనీసం 40,000 లేదా అంతకంటే ఎక్కువ మంది ఫ్రెషర్లను కంపెనీ నియమించుకుంటూ వచ్చిందని పేర్కొన్నారు. 2025-26లో 12,000 మంది ఉద్యోగులను టీసీఎస్ తొలగించింది. కంపెనీలో మెరుగైన పని తీరు కనబరిచినంత వరకు కెరీర్‌కు ఇబ్బంది ఉండదని కృతివాసన్ భరోసా ఇచ్చారు. గత ఏడాది కోతలకు, కృత్రిమ మేధ (ఏఐ) కారణమన్న వాదనలను తోసిపుచ్చారు.

# చైనాపై 50% అదనపు సుంకాలు విధిస్తాం...



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి చైనాపై బెదిరింపులకు దిగారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తే చైనాపై 50% వరకు అదనపు సుంకాలు విధిస్తామని ఆయన ప్రకటించారు. ఈ చర్య ద్వారా ఇరాన్ ఆర్థిక వనరులను అడ్డుకోవడం, చైనా వాణిజ్య ఆధిపత్యాన్ని నిరోధించడం అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ చైనా ఇరాన్ నుంచి చమురును ప్రధానంగా కొనుగోలు చేస్తోంది. ఇది ఇరాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి సహాయపడుతున్నందున ఈ హెచ్చరిక జారీ చేయబడింది.

చైనా నుంచి వచ్చే ఉత్పత్తులపై అదనపు పన్నులు విధిస్తానని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగితే, ఈ చర్యలను మరింత కఠినతరం చేస్తామని, 50% పన్ను విధిస్తామని ట్రంప్ అన్నారు. ఇరాన్‌తో చైనా చమురు వాణిజ్యాన్ని నిలిపివేసి, దానికి బదులుగా వెనిజులా నుంచి తక్కువ ధరకు ఇంధనాన్ని అందిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను దుర్వినియోగం చేసి ఇరాన్ ఆయుధాలను నిల్వ చేసుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. అమెరికా ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని చైనా రాయబార కార్యాలయం ఒక అధికారిక ప్రకటనలో స్పందించింది. తాము యుద్ధంలో ఏ పక్షానికీ ఆయుధాలు అందించడం లేదని కూడా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక శక్తుల మధ్య జరుగుతున్న ఈ పోరాటం ప్రపంచ మార్కెట్‌పై తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది. సరఫరా గొలుసును ప్రభావితం చేయడంతో పాటు, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తుల ధరల పెరుగుదలకు కూడా దారితీయవచ్చు. ఇరాన్‌ను ఆర్థికంగా ఏకాకిని చేయాలన్న అమెరికా ప్రయత్నాలకు చైనా సహకారం ఒక అడ్డంకిగా ఉంది. ఈ పరిస్థితుల్లో, వాణిజ్య సుంకాలను పెంచడం ద్వారా ట్రంప్ చైనాపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ చర్యలు కొత్త వాణిజ్య యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.



## ఎమ్మెస్ సుబ్బులక్ష్మి పాత్రలో రష్మిక...!

భారతదేశం గర్వించే ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న ఎమ్మెస్ సుబ్బులక్ష్మి జీవిత కథ ఆధారంగా ఓ భారీ బయోపిక్ రాబోతున్న సంగతి తెలిసిందే. జాతీయ అవార్డు గ్రహీత, 'జెర్సీ' చిత్ర దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తున్నారు. అయితే, ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించేది ఎవరనే దానిపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడినట్లు తెలుస్తోంది. ఈ అరుదైన అవకాశం 'నేషనల్ క్రష్' రష్మిక మందన్నను వరించినట్లు సమాచారంఫిల్మ్ నగర్ వర్గాల ప్రకారం, ఇటీవల చిత్రబృందం రష్మికపై రహస్యంగా ఒక లుక్ టెస్ట్ నిర్వహించింది. సాంప్రదాయ గెటప్‌లో రష్మిక అద్భుతంగా సరిపోయిందని, ఆమె హావభావాలు చూసి దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలుస్తోంది. దీంతో ఈ పాత్రకు ఆమెను దాదాపు ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. నిజానికి ఈ బయోపిక్ ప్రకటించినప్పటి నుంచి కథానాయికగా పలువురి పేర్లు వినిపించాయి. మొదట సాయి పల్లవి, ఆ తర్వాత కన్నడ నటి రుక్మిణి వసంత్ పేర్లను పరిశీలించినట్లు వార్తలొచ్చాయి. అయితే, తాజా పరిణామాలతో వారందరినీ వెనక్కి నెట్టి రష్మిక ఈ అవకాశాన్ని దక్కించుకున్నట్లు కనబడుతోంది. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రష్మిక కెరీర్‌లో ఈ బయోపిక్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 'పెద్ది' కథ వినగానే దర్శకుడు బుచ్చిబాబును కౌగిలించుకున్నా: రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. గ్రామీణ క్రీడా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 292 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం సోమవారం హైదరాబాద్‌లో 'థాంక్యూ మీట్' నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా, నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ స్క్రీన్‌పై మారని నాయికల పాత్రలు..

రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటించిన 'పెద్ది' (గ్రావసఎ) చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, చిత్రంలో మహిళా పాత్రల చిత్రణపై సరికొత్త వివాదం రేగింది. పెద్ద బడ్జెట్ చిత్రాల్లో హీరోయిన్లను కేవలం పురుషుల కోరికలను నెరవేర్చే గ్లామర్ బొమ్మలుగా (ఆబ్జెక్టిఫికేషన్) చూపే అలవాటు భారతీయ సినిమాలో ఇంకా మారలేదని 'ఇండియా టుడే' తన తాజా కథనంలో విశ్లేషించింది. గతంలో భారీ విజయాలు సాధించిన 'పుష్ప: ద రైజ్', 'కేజీఎఫ్' చిత్రాల తరహాలోనే 'పెద్ది' సినిమా కూడా అదే పాత పంథాను అనుసరించిందని విమర్శకులు తప్పుబడుతున్నారు.జూన్ 4న విడుదలైన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో హీరోయిన్ అచ్చియమ్మ (జాన్వీ కపూర్) పాత్రకు కథలో ఎలాంటి ప్రాధాన్యం లేదని, కేవలం ఆమె నడుము, శారీరక సౌందర్యాన్ని ప్రదర్శించే కెమెరా యాంగిల్స్ పైనే దర్శకుడు శ్రద్ధ పెట్టారని ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా హీరో బలవంతంగా ముద్దు పెట్టుకునే సీన్, విలన్లు ఆమె బట్టలు లాగేందుకు ప్రయత్నించే సీన్లు తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి. ఈ తీవ్రమైన ట్రోలింగ్, సోషల్ మీడియా నిరసనలపై స్పందించిన దర్శకుడు బుచ్చిబాబు సానా మహిళలను కించపరిచే ఉద్దేశం తమకు లేదని చెబుతూ బహిరంగ క్షమాపణలు చెప్పారు. అంతేకాకుండా, వివాదాస్పదంగా మారిన దాదాపు మూడు నిమిషాల సీన్లను సినిమా నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.



**భారీ బడ్జెట్ సినిమాల్లో మహిళల బాడీ ఆబ్జెక్టిఫికేషన్‌పై 'ఇండియా టుడే' ప్రత్యేక కథనం**

**పుష్ప, కేజీఎఫ్ తరహాలోనే 'పెద్ది' చిత్రంలోనూ హీరోయిన్ గ్లామర్‌కే ప్రాధాన్యం**

**జాన్వీ కపూర్ పాత్ర చిత్రణ, కెమెరా యాంగిల్స్‌పై విమర్శకుల అభ్యంతరం**

**వివాదాస్పద సీన్ల తొలగింపు.. దర్శకుడు బుచ్చిబాబు క్షమాపణలు**

**విమర్శలు ఉన్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద 200 కోట్లకు పైగా వసూళ్లతో 'పెద్ది' రికార్డు**

మలయాళ చిత్ర పరిశ్రమ మహిళా పాత్రలకు బలమైన గుర్తింపు ఇస్తున్నప్పటికీ.. తెలుగు, తమిళ, కన్నడ పరిశ్రమల్లోని పెద్ద బడ్జెట్ కమర్షియల్ సినిమాలు కేవలం 'మాస్ అప్పీల్' కోసమే నాయికలను వాడుకుంటున్నాయని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. రష్మిక మందన్న, శ్రీనిధి శెట్టి పాత్రల తరహాలోనే జాన్వీ కపూర్ లాంటి ప్రతిభావంతమైన నటికి కూడా కేవలం గ్లామర్ సీన్లు మాత్రమే లభించడంపై అభిమానులు నిరాశ చెందుతున్నారు. అయితే, ఈ విమర్శలు ఎలా ఉన్నా బాక్సాఫీస్ వద్ద మాత్రం 'పెద్ది' హవా నడుస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల రూపాయల క్లబ్‌లో చేరిన ఈ చిత్రం, రామ్ చరణ్ కెరీర్‌లో 'ఆర్ఆర్ఆర్', 'రంగస్థలం' తర్వాత మరో అతిపెద్ద హిట్‌గా నిలిచింది.

## పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ ట్రెండ్‌లోకి మరో బ్యూటీ!

ఈ మధ్యకాలంలో బాగా వార్తలలో నిలుస్తోన్న అంశం.. సెలబ్రిటీల 'పెయిడ్ సబ్‌స్క్రిప్షన్స్'. సోషల్ మీడియా అకౌంట్స్‌లో ఫాలోయర్స్‌ని పెంచుకుంటూ, వారికి అందాల ఎర వేస్తూ, సబ్‌స్క్రిప్షన్ వైపు నడిపించుకుంటున్నారు. కాస్త పేరున్న భామలందరూ ఇప్పుడీ బాటలోనే నడిచేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విష్ణు ప్రియ, అనన్య నాగళ్ల వంటి నటీమణులు ఈ పద్ధతి ద్వారా తమ సోషల్ మీడియా క్రేజ్‌ని, ఆదాయ మార్గంగా మార్చుకోగా.. ఇప్పుడు మరో సోషల్ మీడియా స్టార్ అషు రెడ్డి, కూడా అదే బాటలో పయనిస్తున్నారు. తాజాగా ఆమె కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో 'పెయిడ్ సబ్‌స్క్రిప్షన్స్' ట్రెండ్‌లోకి అడుగుపెట్టినట్లుగా చెబుతూ ఓ వీడియోను షేర్ చేశారు. ఇప్పుడా వీడియో వైరల్ అవుతోంది. నటిగా, బిగ్ బాస్ ఫేమ్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉన్న ఈ బ్యూటీ, తన ఫాలోయర్స్ కోసం నెలకు రూ. 399 రుసుముతో ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లుగా ఈ వీడియోలో నవ్వుతూ తెలుపుతున్నారు. ప్రస్తుతం ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు మిలియన్లకు పైగా ఫాలోయర్స్ ఉన్నారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ, తాజా ఫొటో షూట్స్‌తో సందడి చేసే అషు రెడ్డి, తన పాపులారిటీని క్యాష్ చేసుకునే ప్రయత్నంలో సక్సెస్ అయ్యారు. సబ్‌స్క్రిప్షన్ ఫీచర్‌ను లాంచ్ చేసిన ఒక్క రోజులోనే ఆమెకు దాదాపు 700 మందికి పైగా సబ్‌స్క్రైబర్లు చేరడం విశేషం. ఈ లెక్కన చూస్తే, కేవలం ఒక్క రోజులోనే దాదాపు రూ. 3 లక్షల ఆదాయాన్ని సునాయాసంగా అందుకున్నారని తె లుస్తోంది. రానున్న రోజుల్లో ఈ సబ్‌స్క్రైబర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే అమ్మడి పరువాల పవర్ అలాంటిది మరి.రామ్ గోపాల్ వర్మకే మతిపోగొట్టిన అందం అషు రెడ్డి సొంతం. అలాంటి భామ అందరికీ పరువాల విందు ఇస్తానంటే, పైకం చెల్లించకుండా ఉండగలరా? అందుకే, సబ్‌స్క్రైబర్ అయ్యేందుకు క్యూ కడుతున్నారు. తెలుగు సినిమాల్లో కొన్ని పాత్రలతో మెరిసినప్పటికీ, అషు రెడ్డికి సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్ అసాధారణమని చెప్పొచ్చు. ముఖ్యంగా ఆమె షేర్ చేసే గ్లామరస్ ఫోటోషూట్స్, వీడియోలకు యూత్ నుండి భారీ స్థాయిలో ఆదరణ లభిస్తుంటుంది. తనకంటూ ఉన్న ఈ బలమైన ఫాలోయింగ్‌ను, అభిమానులకు ఇలా సబ్‌స్క్రిప్షన్ పేరిట కొత్త ఆదాయ వనరుగా మార్చుకుంటోంది. ప్రస్తుతం ఈ అంశంపైనే భారీ స్థాయిలో చర్చలు నడుస్తున్నాయి. ఈ సబ్‌స్క్రిప్షన్ విషయమై పోలీసులకు కూడా ఫిర్యాదులు అందుతున్నట్లుగా తెలుస్తోంది. ఆల్రెడీ విష్ణు ప్రియపై కేసు కూడా నమోదైంది.



## నవ్వించేందుకు మళ్లీ వస్తున్నారు



విశ్వక్‌సేన్ కథానాయకుడిగా తరుణ్‌భాస్కర్ దర్శకత్వంలో ఎనిమిదేండ్ల క్రితం వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమా ఎంతటి విజయాన్ని అందుకున్నదో తెలిసిందే. కల్ట్ కామెడీ మూవీగా ఆడియన్స్‌ని నుంచి కితాబులందుకున్న ఈ చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న సినిమా 'ఈఎన్ఈ రిపీట్'. విశ్వక్‌సేన్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి కలిసి నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ థాయిలాండ్‌లో జరుగుతున్నది. నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన స్టిల్‌లో వింటేజ్ కన్వర్టిబుల్ కారులో హాయిగా కూర్చుని, ఎంతో ఉత్సాహం కనిపిస్తున్న విశ్వక్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమానులను చూడొచ్చు.ఈ చిత్రానికి కెమెరా: ఏజే ఆరోల్, సంగీతం: వివేక్ సాగర్.

Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.